టాప్ న్యూస్

## పార్టీలను కాదు.. పాటను నమ్ముకున్నా



- నేను ఏ పార్టీ కండువాను కప్పుకోలే
- నేను ఎన్నో అవకాశాలు కోల్పోయా.. అవమాన పడ్డా
- నాపై విషప్రచారం సమంజసమా?
- సింగర్ మంగ్లీ సంచలన ప్రకటన

02

## డీకే అరుణకు ఛాన్స్

### మహిళా కోటాలో.. చర్చ



- ఐదు నుండి ఆరు రాష్ట్రాలకు ఛాన్స్ ఇవ్వాలంటున్న మోదీ
- మహిళకే తెలంగాణ పగ్గాలు ఇచ్చే ప్రతిపాదన

02

## తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్



- శుభాకాంక్షలు తెలిపిన సీఎం, టీపీసీసీ అధ్యక్షులు
- ప్రస్తుతం రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలుగా ఉన్న మీనాక్షి

02



కంది రామచంద్రారెడ్డి
*వీకెండ్ అనాలసిస్*

## తెలంగాణను బద్నాం చేసే కుట్ర

పార్లమెంట్ లో కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోయిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగులు రాష్ట్రం తెలంగాణ అప్పుల ఊబిలో ఎందుకు కూరుకుపోయింది? తెలంగాణ అప్పుల్లో కూరుకుపోకుండా కేంద్రం ఏం చర్యలు చేపట్టింది? మేం చర్యలు చేపట్టినా.. తెలంగాణ ఊబిలోకి వెళ్తూనే ఉందని నిర్మలమ్మ ఎందుకంది? నిర్మల వ్యాఖ్యల వెనక తెలంగాణను బద్నాం చేసే కుట్ర ఉందా? కేంద్రం తెలంగాణను వైఫల్యరాష్ట్రంగా ముద్రవేయాలన్న కుట్ర చేస్తున్నదా? అన్న అనుమానాలను తెలంగాణ వాదులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెలంగాణ నుండి వచ్చే ప్రశ్నలకు కేంద్ర పెద్దలు ఈ స్థాయిలో స్పందించిన దాఖలాలు లేవు. మద్యం వినియోగం విషయంలోనూ పార్లమెంట్ వేదికగా ప్రశ్నలు అనుమతించి సమాధానాలు చెప్పడం వెనుక అనుమానం రేకెత్తించే వ్యూహాలు కనబడుతున్నాయి.

**- తాజా రాజకీయ పరిణామాలపై ఎఎన్ఎన్ సిఈవో, జర్నలిస్ట్ కంది రామచంద్రారెడ్డి వీకెండ్ ఎనాలసిస్**

ఎడిటోరియల్ పేజీ 4లో

ANN తెలుగు

Follow: @ANNTELUGU

16-02-2025

# మహా పత్రిక

ఆదివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 76 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



# రాహుల్‌తో రేవంత్

## గంటకుపైగా కీలక భేటీ

తెలంగాణ కులగణన దేశానికే రోడ్ మ్యాప్

త్వరలో రాహుల్ అతిధిగా భారీ బహిరంగసభ

నాపై అబద్ధపు ప్రచారం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు

నేను కొందరికి నచ్చవచ్చు.. నచ్చకపోవచ్చు

నా పని నేను సక్రమంగా చేస్తున్నా.. ప్రధానిని విమర్శించలేదు

భేటీ అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

### నాపై అబద్ధపు ప్రచారం చేసి పైశాచిక ఆనందం పొందుతున్నారు

తనపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పైశాచిక ఆనందాలు పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పకొచ్చారు. 'నేను కొందరికి నచ్చవచ్చు. నచ్చకపోవచ్చు. నన్ను కొందరు అంగీకరించక పోవచ్చు.. కానీ నా పని నేను సక్రమంగా చేస్తున్నాను. నన్ను ఎవరూ ప్రశ్నించే పరిస్థితిని తెచ్చుకోను. కాంగ్రెస్ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హామీలు ఇచ్చింది నేను. హామీలు అమలు చేయకపోతే అడిగేది కూడా నన్నే. కేబినేట్ విస్తరణ నా ఒక్కడి నిర్ణయం కాదు. నా పై ఎవరు ఏమనుకున్నా..? ఎలాంటి విమర్శలు చేసినా.. నేను పట్టించుకోను. పీసీసీ కార్యవర్గం, మంత్రి వర్గ విస్తరణ తదితర అంశాలపై కొందరు పైశాచిక ఆనందం కోసం అబద్దాలు ప్రచారం చేస్తున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి మండి పడ్డారు.

**హైదరాబాద్, మహా:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. ఢిల్లీ, టెన్ జన్ పథ్ లోని సోనియా గాంధీ నివాసంలో దాదాపు గంట సేపు జరిగిన సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, పాలనాపరమైన అంశాలను రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. తర్వాత దీనిపై సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కులగణన గురించి రాహుల్ గాంధీతో సంపూర్ణంగా వివరించానని సీఎం తెలిపారు. 'తెలంగాణలో కులగణన శాస్త్రీయంగా జరిగింది. రాష్ట్రంలో జరిగిన కులగణన దేశానికే రోడ్ మ్యాప్. దేశంలో ఎవరూ చేయలేని విధంగా మేం కులగణన చేశాం. కులగణనలో ఎలాంటి తప్పులు చోటుచేసుకోలేదు. ఒక్కో ఎన్యుమనేటర్ కు 150 ఇళ్లు కేటాయించాం. తప్పులు ఎక్కడా జరగలేదు.

మిగతా 2లో

## సీఎం రేవంత్ హ్యాపీ

- సరైన సమయంలో మంత్రివర్గ విస్తరణ
- సంప్రదింపులతో ఏకాభిప్రాయం
- రెండు మూడు రోజుల్లో పీసీసీ కార్యవర్గం
- రాహుల్ తో సీఎం భేటీలో కీలక చర్చలు

02

# కేసీఆర్ పాపాలకు మేం వడ్డీ కడుతున్నాం

## కాంగ్రెస్‌కు పేరొస్తుందనే.. బీసీ రిజర్వేషన్లపై రాజకీయం

### ఎంత దమ్ముంటే.. ఈ పనిచేస్తాం

రెడ్డి సీఎం అయినా కులగణన చేయడం సాహసం

రాహుల్ గాంధీ ఆదేశాన్ని ఈ ప్రభుత్వం పాటించింది

రేవంత్ అన్న దాంట్లో తప్పేలేదు.. మోదీ రియల్ బీసీ కాదు

### ఏఎన్ఎన్- మహా ఇంటర్వ్యూలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



***ఎక్స్ క్లూజివ్, మహా ప్రత్యేకం:*** కేసీఆర్ చేసిన పాపాలకు మేం వడ్డీ కడుతున్నాం. తెలంగాణనే ఏడులక్షల కోట్ల అప్పుల్లో ముంచిండు. నెలనెలా ఆరున్నర వేలకోట్ల వడ్డీ కడుతున్నం. కేసీఆర్ చేసిన తప్పుల పాపం ఈ ప్రభుత్వం మోయాల్సి వస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం బిసి రిజర్వేషర్ బిల్లు తేగానే కేసీఆర్ కుటుంబానికి కడుపునొప్పి లేసింది. మీ చిల్లర మల్లర రాజకీయాలతో బిసిల విషయంలో కాంగ్రెస్ కమిట్ మెంట్ ను శంకించలేరు. బరాబర్ 42శాతం పై బిల్లు పెడతం. భారతదేశంలోనే ఎవరూ చేయలేని చరిత్ర ఇది. ఈ నిర్ణయం తీసుకోవాలంటే ఎంతో దమ్ముకావాలి అని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఎఎన్ఎన్ మహాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తాజా రాజకీయాలపై ఆయన కుండబద్దలు కొట్టారు.

మిగతా 2లో

MAHAA EXCLUSIVE



## మోదీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా?

### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ అంశమే రెఫరెండమా?

బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు

మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం

బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి పంపితే కేంద్రాన్ని ఒప్పిస్తా

రాజాసింగ్ హిందూ ధర్మం కోసం పోరాడే నాయకుడు

ధర్మ పోరాటంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు

రాజాసింగ్ కు అభ్యంతరాలుంటే అంతర్గతంగా మాట్లాడాలి

మీడియాకు ఎక్కడం సరికాదు: బండి సంజయ్

03

## క్యాన్సర్ బాధితులకు మనోధైర్యమే మందు: బాలకృష్ణ

### పీడియాట్రిక్ అంకాలజీ యూనిట్ ప్రారంభం



**హైదరాబాద్, మహా:** క్యాన్సర్‌ను జయించాలంటే మందులతో పాటు మనోధైర్యం చాలా అవసరమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్, నటుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. అంతర్జాతీయ చైల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా బసవతారకం ఆసుపత్రిలో పీడియాట్రిక్ అంకాలజీ యూనిట్‌తో పాటు పీడియాట్రిక్ అత్యవసర చికిత్స విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లలు క్యాన్సర్ బారినపడటం దురదృష్టకరమని, చిన్న పిల్లల క్యాన్సర్ పై పోరాటం చేసేందుకు ఫండ్ రైజ్ చేస్తున్నట్లు బాలకృష్ణ తెలిపారు.

మిగతా 5లో

## మజ్లిస్ బలం పెంచుకుంటోంది.. జాగ్రత్త పడకపోతే డేంజర్


- రేవంత్ మజ్లిస్ పార్టీ చేతిలో కీలు బొమ్మగా మారారు
- తెలంగాణలో మనం పవర్‌లోకి రావాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



వివరాలు 3లో

## మార్చిలో కేంద్రానికి సెకండ్ ఫేజ్ మెట్రో డీపీఆర్

- హైదరాబాద్ రూపురేఖలనే మార్చే కొత్త మెట్రో మార్గాలు
- సిటీకి నలువైపులా మెట్రో
- సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షను నెరవేర్చే దిశగా విస్తరణ కార్యక్రమాలు
- ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



వివరాలు 3లో

# గ్రీన్ ఎనర్జీ దిశగా హైదరాబాద్

## రాష్ట్రంలో బిల్డర్స్‌కు సంపూర్ణ సహకారం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మహా:** రాష్ట్రంలో బిల్డర్స్ కు సంపూర్ణ సహకారం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నోవాటెల్ ల జరిగిన గ్రీన్ తెలంగాణ సమ్మిట్ సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బిల్డర్స్ కు సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ను గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. అభివృద్ధి దేశాల బాటలో తెలంగాణను నడిపిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం హైదరాబాద్ అభివృద్ధికి 10వేల కోట్లు కేటాయించినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

మిగతా 3లో



# రాహుల్‌తో రేవంత్

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభకు అగ్రనేత రాహుల్ గాంధీ రావాలని కోరాను. రాహుల్ గాంధీ చెప్పిన సూచనలు పాటిస్తున్నాను' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

**ప్రతిపక్షాల రాద్ధాంతం**

తెలంగాణ లో జరిగన కులగణనపై ప్రతిపక్షాలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 'రాజకీయ కోణంలోనే కాదు ప్రజా సంక్షేమం కోణంలోనే కులగణన జరిగింది. ప్రతిపక్షాలు కావాలనే అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయి. మా పాలనతో ఎక్కడా లెక్క తప్ప లేదు. కులగణన కు సంబంధించి అసెంబ్లీలో తీర్మానం చేస్తాం. ఆ వెంటనే పార్లమెంట్ కు పంపిస్తాం. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు ఎలా తీర్పును ఇస్తుందో చూడాలి. సుప్రీంకోర్టు తీర్పు కన్నా ముందే బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏదో మాట్లాడుతున్నారు. సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ లు ఏ పార్టీలు గెలిచి.. ఏ పార్టీలో మంత్రులుగా చేరారో చెప్పాలి' అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

**ప్రధానిని విమర్శించలేదు**

'నేను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శంచలేదు. ఉన్నది ఉన్నట్లుగా నిజం మాట్లాడాను. ప్రధాని హోదాను అగౌరవపరచలేదు. పుట్టుకతోనే ప్రధాని బీసీ కాదు అని మాత్రమే అన్నానను. మోదీకి నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే జన గణనలో కులగణన చేసి చూపించాలి' అని డిమాండ్ చేశారు. అలాగే రాహుల్



గాంధీతో తనకు ఎలాంటి గ్యాప్ లేదని సీఎం స్పష్టం చేశారు.

**కులగణన అమలుకు కమిటీ లేదా కమిషన్**

ఏకసభ్య కమిషన్ నివేదికను యథాతథంగా అమలు చేస్తామని సీఎం వెల్లడించారు. కులగణన అమలుకు కమిటీ లేదా కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిటీ లేదా కమిషన్ ఇచ్చే నివేదికను చట్టరూపం లోకి తెస్తామని మాటిచ్చారు. ప్రత్యేక అసెంబ్లీ సెషన్ పెట్టి చట్టరూపంలోకి తెస్తామన్నారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రమూ కులగణన చేయలేదని, తెలంగాణ కులగణన దేశానికే రోడ్‌మ్యాప్ అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.

**మంత్రివర్గ విస్తరణపై చర్చ లేదు**

మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తామన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై కమిషన్ అధ్యయనం చేస్తోందని సీఎం వివరణ ఇచ్చారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో రాజకీయ జోక్యం లేదన్నారు.

# సీఎం రేవంత్ హ్యాపీ

## సరైన సమయంలో మంత్రివర్గ విస్తరణ.. సంప్రదింపులతో ఏకాభిప్రాయం

### రెండుమూడు రోజుల్లో పీసీసీ కార్యవర్గం..రాహుల్ తో సీఎం భేటీలో కీలక చర్చలు

**హైదరాబాద్, మహా:** ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక భేటీలో అనేక కీలక అంశాలపై చర్చ జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ముందు, పార్టీ ముందు ఉన్న సవాళ్ళపై నేతల మధ్య చర్చ జరగ్గా, ఈ సందర్భంగా రాహుల్ పలు స్పష్టమైన సూచనలు చేసినట్లు తెలిసింది. గత కొంతకాలంగా సీఎంపై సోషల్ మీడియాతో పాటు విపక్ష నేతలు దుష్ప్రచారం చేస్తుండగా, ఈ ఊహాగానాలన్నీ పటాపంచలు చేసేదిశగా కీలక భేటీ జరిగింది. రాహుల్ అండదండలు ఆదేశాలతోనే నిర్ణయాలు తీసుకుంటున్నా.. గత కొన్ని మాసాలుగా దుష్ప్రచారం మాత్రం ఆగడం లేదు. ఈ క్రమంలో శనివారం జరిగిన భేటీ తర్వాత సీఎం రేవంత్ హ్యాపీగా కనిపించారు. ఈ సందర్భంగా రాజకీయ చర్చలు కూడా వచ్చాయి. పార్టీలో సీనియర్ల మధ్య సమన్వయ లేమి, పథకాల ప్రచార లోపాలు, గుర్తించిన సమస్యలపైనా నేతల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. పీసీసీ కార్యవర్గం, డిసిసిలు, క్షేత్రస్థాయి కమిటీలు పూర్తిచేసి క్యాడర్ లో జోష్ నింపాలని, విడతల వారీగా పెండింగ్ లో ఉన్న నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని సూచించినట్లు తెలిసింది. బిజెపిపై బలంగా పోరాడాలని, సరైన సమయంలో మంత్రివర్గ విస్తరణ పూర్తిచేద్దామని రాహుల్ సూచించినట్లు తెలిసింది. సీనియర్ల మధ్య ఏకాభిప్రాయం తీసుకుని విస్తరణ పూర్తిచేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరిస్తున్న వ్యూహంపైనా చర్చ జరిగినట్లు సమాచారం. వచ్చే నెలలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల కానుండగా, ఎమ్మెల్సీల ఎంపికపై నెలాఖరులో లేదా మార్చి మొదటివారంలో చర్చ జరిపే అవకాశాలున్నాయి. బిసి కులగణన అంశంలో మరింతగా ప్రజల్లో చర్చ చేయాలని, దీనిని ఎలా చేపట్టారని రాహుల్ గాంధీ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా సర్వే నిర్వహించిన విధానం, సర్వే నిర్వహించిన తర్వాత వచ్చిన ఫీడ్ బ్యాక్ వివరాలను సీఎం రాహుల్ కు వివరించినట్లు సమాచారం. సరైన సమయంలో స్థానిక ఎన్నికలకు వెళ్ళాలని ఈ సందర్భంగా రాహుల్ సూచించినట్లు తెలిసింది. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ ఛార్జిగా మీనాక్షి నటరాజన్ ను నియమించిన నేపథ్యంలో సంస్థాగత ఫీడ్ బ్యాక్, నివేదిక తీసుకున్న తర్వాత విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

# కేసీఆర్ పాపాలకు మేం వడ్డీ కడుతున్నాం

## కాంగ్రెస్‌కు పేరొస్తుందనే.. బీసీ రిజర్వేషన్లపై రాజకీయం

### ఎంత దమ్ముంటే.. ఈ పనిచేస్తాం

రెడ్డి సీఎం అయినా కులగణన చేయడం సాహసం

రాహుల్ గాంధీ ఆదేశాన్ని ఈ ప్రభుత్వం పాటించింది

రేవంత్ అన్న దాంట్లో తప్పేలేదు.. మోదీ రియల్ బీసీ కాదు

### ఏఎన్ఎన్- మహా ఇంటర్వ్యూలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

*ఎక్స్ క్లూజివ్, మహా ప్రత్యేకం:*

**ప్ర- బిసిల గణన తప్పల తడకగా ఉందని కేటీఆర్, హరీష్, కవిత ఆరోపిస్తున్నారు? మీ లెక్కలేంటి?**

**టీపీసీసీ చీఫ్-**

లెక్కలు పక్కాగా జరిగాయి. పదేళ్ళలో కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత చేయలేనిది తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇపుడు బీసీల లెక్కలు తీస్తుంటే వీరికి కడుపుమంట. బిసిలు ఎక్కడ బాగుపడతారోనని కడుపు నొప్పి వస్తోంది. బిసిలు కాంగ్రెస్ వైపు వెళ్తారేమోనని ఆందోళనతో దీనిని అమలు కావొద్దని చిల్లర మల్లర రాజకీయాలు చేస్తున్నారు.

**ప్ర- అసలు ఈ అంశంలో విమర్శలు ఎందుకొస్తున్నాయి. తర్వాత ఏం చేయబోతున్నారు?**

**టీపీసీసీ చీఫ్-**

సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందినప్పటికీ మా నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశించారని కులగణన చేపట్టారు. ఈ కులగణన వల్లే మేం 56 శాతం ఉన్నాం.. మా వాటా ఏది? మా హక్కులు ఏవి? అని ప్రశ్నించే ధైర్యం కాంగ్రెస్ పార్టీ కల్పించింది. బిసిలకు 42శాతం స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపబోతున్నాం. ఎంత ధైర్యముంటే ముఖ్యమంత్రి ఈ బిల్లు తీసుకురావాలి. మేం గట్టిగా కోరబట్టే, ముఖ్యమంత్రి రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు గట్టిగా పూనుకోబట్టే ఇది సాధ్యమైంది. స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశంలో ఎవరూ కులగణన చేయలే. ఇది చరిత్ర. చిల్లర మల్లర పంచాయతీలతో దీనిని అడ్డుకోలేరు.

**ప్ర- కాళేశ్వరం నీళ్ళు కావాలనే కిందకు వదలట్లే అని బీఆర్ఎస్ ఆరోపిస్తుంది?**

**టీపీసీసీ చీఫ్-**

కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబ అవినీతి కారణంగానే వేస్ట్ అయింది. కాంట్రాక్టర్లకు వరంగా ఈ ప్రాజెక్టు చేపట్టారు. మేం నాగార్జునసాగర్ కట్టినం 70 ఏళ్ళయినా చెక్కుచెదరలే. మీరు కట్టిన కాళేశ్వరం ఏడాదికే ఎందుకు బ్యారేజీలు బద్దలైనయి. నీళ్ళొదిలితే.. కింద ఉన్న రిజర్వాయర్లన్నీ కొట్టుకుపోతయ్. కేసీఆర్ చేసిన ప్రతీ పనీ మనకు శాపంగా మారింది. ఆయన తప్పులకు ఈ ప్రభుత్వం నిందలు మోయాల్సి వస్తోంది.

**ప్ర- మీరు పథకాలు ప్రకటిస్తున్నాఅవి అందరికీ అందడంలేదన్న విమర్శలున్నాయి.**

**టీపీసీసీ చీఫ్ -**

పథకాలు అందిన వారు 80శాతం ఉన్నారు. అందని వారు 20 శాతం ఉన్నారు. ఆ 20 శాతమే గోల గోల చేస్తున్నారు. సుతి లేని సంసారం నడిపి కేసీఆర్ తెలంగాణను అప్పుల కుప్ప చేసిండు. మనకు 7లక్షల కోట్ల అప్పు ఉంది. ప్రతి నెలా 6,500 కోట్ల వడ్డీ కడుతున్నాం. కేసీఆర్ చేసిన పాపాలకు మేంవడ్డీ కడుతున్నాం. ఇంత ఇబ్బంది ఉన్నా.. పాతవి కొనసాగిస్తూ కొత్త పథకాలు ప్రారంభిస్తున్నాం. మేము ఏడాదికాలంగా ఎన్నో పథకాలు అమలుచేస్తున్నాం. ఉచితబస్సు, రైతుభరోసా, రుణమాఫీ, ఫ్రీ కరెంట్, 500కు గ్యాస్ వంటి అనేక పథకాలు అమలుచేస్తున్నాం. పదేళ్ళు ఏమీ వెలగబెట్టలే. కేసీఆర్ కుటుంబ ఇపుడు మాట్లాడుతున్నారు.

**ప్ర- మోదీ కులంపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి? దీనిని ఎలా చూస్తారు?**

**టీపీసీసీ చీఫ్ -** సీఎం అన్నదాంట్లో తప్పేముంది. మోదీది మొదట వైశ్య కులం.తర్వాత బిసిల్లోకి ఆయన కులం కన్వర్ట్ అయింది. ఇందులో తప్పేముంది. ఇది నిజమే కదా. 11 ఏళ్ళలో మోదీ బిసిలకు ఏ న్యాయం చేశారు? టెక్నికల్ గానే మోదీ బిసి. ఆయన బిసిలకు చేసిన న్యాయమేమీ లేదు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణన, కులగణన దేశమంతా చేపట్టాలి.



# పార్టీలను కాదు పాటను నమ్ముకున్నా

## నేను ఏ పార్టీ కండువాను కప్పుకోలే

### నేను ఎన్నో అవకాశాలు కోల్పోయా.. అవమాన పడ్డా

**నాపై విషప్రచారం సమంజసమా?.. సింగర్ మంగ్లీ సంచలన ప్రకటన**

**మహా:** సింగర్ మంగ్లీ తాజా వివాదంపై స్పందించారు. సంచలన ప్రకటన విడుదల చేశారు. అరసవల్లి దేవాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి దర్శనంపై చాలా మంది విమర్శించడం బాధ కలిగించిందన్నారు. 2019 ఎన్నికలకు ముందు వైఎస్సార్సీపి కి చెందిన కొందరు లీడర్లు సంప్రదిస్తే పాటపాడానని, దాని తర్వాత రెండు నియోజకవర్గాల్లో క్యాంపెయిన్ చేసినట్లు మంగ్లీ అంగీకరించారు. ఆ నియోజకవర్గాలలో తనకు వ్యక్తిగతంగా నాయకులు తెలిసినందునే, తాను ప్రచారంలో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. కానీ ప్రచారంలో పాల్గొన్నా ఎవరినీ ఒక్క మాట కూడా విమర్శించలేదని మంగ్లీ వివరించారు.



**పార్టీ జెండా మోయలేదు**

తాను ఎక్కడా కూడ వైసీపీ జెండా మోయలేదని, అలాగే ఏ పార్టీ కండువాను కప్పుకోలేదని మంగ్లీ అన్నారు. అప్పటి పరిస్థితుల్లో ఒక కళాకారిణిగా పాటలు పాడాను, వైఎస్సార్సీపి ఒక్కటే కాదు, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలతో పాటు దాదాపు అన్ని పార్టీల లీడర్లకు పాటలు పాడానన్నారు. కాని అప్పటికే తనపై రాజకీయ పార్టీ ముద్ర పడటంతో మిగతా పార్టీలకు పాటలు పాడే ఛాన్స్ దూరమయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చాలా అవకాశాలు కోల్పోయానని, అవమానాలు కూడా ఎదుర్కొన్నట్లు ఆమె తెలిపారు.

**వైసీపీకి పాటలు పాడేందుకు తిరస్కరణ**

2024 ఎన్నికల సమయంలో వైసీపీ కి పాటలు పాడాలని పిలుపు వచ్చినా, తాను సున్నితంగా తిరస్కరించినట్లు మంగ్లీ అన్నారు. ఒక కళాకారిణిగా గుర్తించి ఎస్వీబిసి ఛానల్ సలహాదారురాలిగా నియమిస్తున్నట్లు ఛానల్ అధికారులు తనను సంప్రదించారన్నారు. తాను ఆ పదవి స్వీకరించాలా వద్దా అని చాలా రోజులు తర్జన భర్జన పడినట్లు, ఇది రాజకీయ పదవి కాదని, అప్పటికే చాలా మంది కళాకారులు సలహాదారులుగా చేశారని తన శ్రేయోభిలాషులు సూచించారని ఆమె వివరించారు. మా ఇంటి ఇలవేల్పు శ్రీవారి సన్నిధిలో ఎలాంటి అవకాశం వచ్చినా తిరస్కరించరాదనే ఉద్దేశంతో ఆ పదవిని కొనసాగించానే తప్ప ఎక్కడా బహిరంగంగా ఆ పదవి గురించి ప్రకటించుకోలేదన్నారు మంగ్లీ.

**పాటను నమ్ముకున్నా.. పార్టీలను కాదు**

తాను పాటను నమ్ముకునే వచ్చాను కాని పార్టీలను, పదవులను నమ్ముకొని రాలేదని మంగ్లీ తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడును తాను ఎక్కడా అనని మాటలను, ఆధారాలు లేకుండా వాస్తవాలు తెలీకుండా కొందరు కావాలనే రాజకీయ లబ్ది కోసం ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు, టీడీపీకి తాను పాట పాడను అన్న మాట ముమ్మాటికి వాస్తవం కాదని మంగ్లీ ప్రమాణం చేసి చేశారు. మొదట్లో వైసీపీకి పాడిన కారణంగానే, 2019 ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి చెందిన ఎవరూ కూడ సంప్రదించలేదని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం కలిగిన అంతపెద్ద మనిషిని తాను అంతమాట అన్నానని ప్రచారం చేయడం న్యాయమేనా ? 2019 ఎన్నికల్లోని వీడియో క్లిప్పులతో రాజకీయపార్టీలకు ముడిపెట్టి విష ప్రచారం చేయడం సమంజసమా అంటూ ప్రశ్నించారు.



## తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్

- శుభాకాంక్షలు తెలిపిన సీఎం, టీపీసీసీ అధ్యక్షులు
- ప్రస్తుతం రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలుగా ఉన్న మీనాక్షి

**మహా:** తెలంగాణ నూతన ఏఐసీసీ ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్ ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఇప్పటి వరకు ఈ స్థానంలో దీపాదాస్ మున్షీ భాద్యతలు నిర్వర్తించారు. మీనాక్షి నటరాజన్ ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ప్రకటించడంపై సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ లు హర్షం వ్యక్తం చేశారు. సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన మీనాక్షి నటరాజన్, ప్రస్తుతం రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలుగా పని చేస్తున్నారు. నిజాయితీ గల మహిళా నేతగా పేరుగాంచి, పార్టీలో అంచెలంచెలుగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ.. మీనాక్షీ నటరాజన్ నేడు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ గా నియమితులయ్యారు. 1999 2000సంవత్సరంలో మీనాక్షి నటరాజన్ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు గా పనిచేశారు. ఆ సమయంలో తెలంగాణ రాష్ట్ర నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులుగా ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ కొనసాగారు. ప్రస్తుతం మహేష్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్ నియమితులు కావడంపై మహేష్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# డికె అరుణకు ఛాన్స్

## మహిళా కోటాలో.. చర్చ

- ఐదు నుండి ఆరు రాష్ట్రాలకు ఛాన్స్ ఇవ్వాలంటున్న మోదీ
- మహిళకే తెలంగాణ పగ్గాలు ఇచ్చే ప్రతిపాదన



**హైదరాబాద్, మహా:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడెవరో తేల్చలేకపోతున్నది. మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఖరారైనట్లే అన్నట్లు లీకులు ఇస్తూనే రకరకాల ప్రత్యామ్యాయాలు పరిశీలిస్తోంది. మహిళా రిజర్వేషన్ ఫార్ములాతో దేశ వ్యాప్తంగా మహిళా లోకానికి దగ్గరయ్యేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. అందులో భాగంగానే 33 శాతం మహిళా రిజర్వేషన్లను పార్టీ పదవుల్లో కూడా అమలుచేయాలని బీజేపీ నిర్ణయించింది. ఈనేపథ్యంలో 5 నుంచి 6 రాష్ట్రాలకు మహిళా అధ్యక్షులను నియమించాలని మోదీ తాజా వ్యూహంగా చెబుతున్నారు. శనివారం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులపై హాట్ హాట్ చర్చ సాగింది. పోలింగ్ బూత్ స్థాయి నుంచి, జాతీయ అధ్యక్షుడి ఎన్నిక కోసం కాషాయదళం దేశవ్యాప్తంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తోంది. జాతీయ అధ్యక్షుడితో పాటు పలు రాష్ట్రాలకు ప్రెసిడెంట్లను నియమించే ప్రక్రియ కొనసాగుతోంది. సంస్థాగత నిర్మాణంతో పాటు మహిళలను ఆకర్షించడానికి పావులు కదుపుతున్నట్టు స్పష్టంగా కనిపిస్తోంది. మహిళా రిజర్వేషన్ ఫార్ములాతో దేశ వ్యాప్తంగా మహిళా లోకానికి దగ్గరయ్యేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. అందులో భాగంగానే 33 శాతం మహిళా రిజర్వేషన్లను పార్టీ పదవుల్లో కూడా అమలుచేయాలని బీజేపీ నిర్ణయించింది. ఈనేపథ్యంలో 5 నుంచి 6 రాష్ట్రాలకు మహిళా అధ్యక్షులను నియమించాలని మోదీ సూచించగా, అనూహ్యంగా రేసులోకి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డికె అరుణ దూసుకొచ్చింది. రాష్ట్రంలో బీజేపీ సంస్థాగతంగా విభజించుకొన్న 39 జిల్లాల్లో కనీసం 10 జిల్లాలకు తక్కువ కాకుండా జిల్లా అధ్యక్ష బాధ్యతలు మహిళలకు అప్పగించాల్సి ఉండగా, ఇప్పటిదాకా సంగారెడ్డి మినహా ఇతర జిల్లాలకు మహిళలను ఖరారుచేయలేదు. అయితే జిల్లా పదవుల్లో ఎలా ఉన్నా.. జాతీయ నాయత్వం దేశం చూపును ఆకర్షించేందుకు రాష్ట్రాల బాధ్యతలు మహిళలకు అప్పగించే యోచనలో ఉంది. ఈ క్రమంలో డీకే అరుణ నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్ష పదవికి ప్రస్తుతం నలుగురు ఎంపీలతో పాటు పలువురు సీనియర్ నేతలు ఆశిస్తున్నారు.

# దీపాదాస్ మున్షీ సేవలకు సెల్యూట్

## అమె అద్భుతంగా పనిచేశారు

**పిచ్చిప్రచారం చేస్తే చర్యలు తప్పవు**
**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**హైదరాబాద్, మహా:** తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇంచార్జ్‌గా పని చేసిన దీపాదాస్ మున్షీకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మద్దతుగా నిలిచారు. శనివారం దీపాదాస్ మున్షీ సేవలను ఆయన కొనియాడారు. నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణ గల నాయకురాలు దీపాదాస్ అని, ఆమె పార్టీని బలోపేతం చేయడంలో ఎంతోకృషి చేశారని పేర్కొన్నారు. కొన్ని ప్రసార మాధ్యమాల్లో దీపాదాస్ మున్షీ పార్టీ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేశారని ప్రచారం చేస్తున్నారని అది అవాస్తవమని స్పష్టం చేశారు. ఆమెపై వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అలాంటి నిరాధార వార్తలు రాస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. దీపాదాస్ మున్షీ కేరళ ఏఐసీసీ ఇంచార్జిగా ఉంటూ తెలంగాణలో ఏడాది కాలం పాటు అదనపు బాధ్యతలు నిర్వహించారని, ఏఐసీసీ కొన్ని రాష్ట్రాల ఇంచార్జి లను, సంస్థాగత మార్పులను చేస్తూ అందులో భాగంగా తెలంగాణకు పూర్తి బాధ్యతలతో మీనాక్షి నటరాజన్‌ను నియమించారని వివరించారు. కాంగ్రెస్ పార్టీకి కేరళలో పూర్తి బాధ్యతలతో పని చేయాల్సి ఉన్నందున ఇక్కడ కొత్త నియామకం జరిగిందే తప్ప ఎలాంటి చర్యలు కావన్నారు. దీపాదాస్ మున్షీ ప్రియరంజన్ దాస్ మున్షీ సతీమణిగా, పెద్ద రాజకీయ కుటుంబ నేపథ్యం, నీతి, నిజాయితీగా పని చేసిన చరిత్ర ఉందని, పార్టీని క్రమశిక్షణగా, సంస్థాగతంగా బలోపేతం చేశారని వివరించారు.

# మోదీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా?



**మహా:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ముస్లింలను బీసీ జాబితాలో కలిపి రిజర్వేషన్ల జాబితాను కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ''మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. ప్రజలకు, బీసీ సంఘాలకు ఈ విషయం తెలుసు''అని వ్యాఖ్యానించారు. ఈరోజు హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు)పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ, తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై సమీక్ష నిర్వహించాం. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్(శత్రు ఆస్తులు) ఉన్నాయి. చాలా ఆస్తులు ఆక్రమణలు జరిగాయి. వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా పొజిషన్ లో ఉన్న సామాన్య ప్రజలు, రైతులకు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలేమిటి? అనే అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే, రికార్డ్స్ పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరాము. గతంలో పాకిస్తాన్ తో యుద్ధం సందర్భంగా ఇండియా నుండి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారు. అట్లాగే పాకిస్తాన్ నుండి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారు. అయితే ఆ ఆస్తులు పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్ ను కూడా అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించాం. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని అంచనా వేస్తున్నాం. మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించాం.

మనిషి పుట్టిన వెంటనే కులం పేరు పెడతామా? రేవంత్ రెడ్డికి అట్లనే చేశారా? ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రధానిపై మాట్లాడేటప్పుడు అవాకులు, చవాకులు మాట్లాడతారా? రేవంత్ విజ్ఞతకే వదిలేస్తున్నా. మోదీ ముమ్మాటికీ బీసీనే. 1994లోనే గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారు. మోదీ సైతం తన తొలి కేబినెట్ లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారు. అట్లాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఇద్దరు మాత్రమే. మరి కుల గణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ ప్రభుత్వం లెక్క తేల్చింది. అంతకుముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారు. ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు? అసలు మోదీ కులం గురించి చర్చించాల్సిన అవసరం ఏముంది? ఆ విషయానికొస్తే...రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ చేయాలి. ఎందుకంటే రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్. ఆయన తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్. ఇటలీ దేశస్తురాలు. మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారు. రాహుల్ కు ఒక కులం లేదు, మతం లేదు, జాతి లేదు. మరి అట్లా చర్చ చేయాలంటే టెన్ జన్ పథ్ నుండే రాహుల్ కులం, మతం గురించి చర్చ చేద్దామా? దీనికి రేవంత్ ఏం సమాధానం చెబుతారు. రేవంత్ తీరు కొరివితో తల గోక్కోవడమంటే ఇదే. రేవంత్ కు దమ్ముంటే... మోదీ బీసీయా కాదా? రాహుల్ గాంధీ కులం, మతంపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెఫరెండంగా భావిద్దామా? నేనడుగుతున్నా 6 గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తుంటే వాటిపై చర్చ చేయకుండా, సమాధానం చెప్పకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భృతి ఇస్తామన్నరు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. ఉద్యోగులను పీఆర్సీని అమలు చేస్తామన్నారు. కానీ ఏమీ చేయలేదు. నిరుద్యోగుల పక్షాన కొట్లాడి జైలుకు పోయింది బీజేపీ. వాళ్లకు అండగా ఉన్నది బీజేపీ. ఇచ్చిన మాట ప్రకారం రోజ్ గార్ మేళా కింద 9.25 లక్షల ఉదయోగాలను భర్తీ చేసింది బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం. మరి మీరు చేసిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 50 వేల మందికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పుకుంటున్నారు. సిగ్గుండాలే. బీసీ జాబితాలో ముస్లింలను కలిపితే కేంద్రం ఒప్పుకునే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టి రాజకీయం చేయడానికి రేవంత్ రెడ్డి డ్రామాలాడుతున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. అట్లాగే పూర్తిస్థాయిలో కులగణన చేసి బీసీ జనాభా లెక్క తేల్చాలి. ఆ తరువాత కేంద్రానికి పంపితే ఒప్పించి ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. అంతే తప్ప బీసీ జాబితాలో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే ఒప్పుకునే ప్రసక్తే లేదు. మత రిజర్వేషన్లను వ్యతిరేకించి తీరుతాం. అది తెలిసి కూడా కేంద్రానికి పంపిస్తాం... ఆమోదించాలని మాట్లాడటం విడ్డూరం. అసలు బీసీ జాబితాలో ముస్లింలను కలపడంవల్ల బీసీలకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో, నిధులు కేటాయింపులతో తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమాదముంది. ఇప్పటికే ముస్లింలకు మైనారిటీ కోటాలో లాభం చేకూరుస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాలోనూ లబ్ది పొందుతున్నారు. మళ్లీ బీసీ జాబితాలో కలపడం ఏంది? అట్లా చేస్తే బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి గెలుస్తారు. అప్పుడు బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. ఇగ బీసీలకు చేసిన లాభమేంది? కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. ఒకవర్గానికి మేలు చేసేందుకు బీసీలను రాచిరంపాను పెడుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా తమ ఓటును ఆయుధంగా మార్చుకుని కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరుతున్నా.... కాంగ్రెస్ కులగణన సక్రమమైతే రీ సర్వే ఎందుకు చేస్తున్నారు? తెలంగాణలో 3 కోట్ల 95 లక్షల ఆధార్ కార్డులున్నట్లు నివేదికలున్నయ్. ఆధార్ తీసుకోని వారి శాతం మరో 10 శాతం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే చేసి 3 కోట్ల 70 లక్షల జనాభా ఉన్నట్లు తేల్చడమేంది? మిగిలిన 60 లక్షల మంది ప్రజలేమైపోయారు? కాంగ్రెస్ చంపేసిందా? మీకు దమ్ముంటే ఇంటింటికీ వెళ్లి కుల గణన చేయాలి. ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి కేంద్రానికి పంపాలి. అంతే తప్ప హిందూ జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి నివేదిక పంపుతామంటే ఊరుకునే ప్రసక్తే లేదు...

### రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ...

ఒక కులానికే బీజేపీలో పదవులిచ్చారని అనడం కరెక్ట్ కాదు. గత ఎన్నికల్లో బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించింది. అట్లాగే అంతకుముందు బీసీనైన నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారు. బీసీ అయిన లక్ష్మణ్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం తోపాటు పార్లమెంటరీ బోర్డు పదవి ఇచ్చింది. బీసీని సీఎం చేస్తానని ప్రకటించింది కాబట్టి ఓసీ అయిన కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. అయినా పార్టీ నియమనిబంధనల ప్రకారం పదవులిస్తారు. ఏదైనా అభ్యంతరాలుంటే పార్టీలో అంతర్గతంగా చర్చించాలి. అంతే రోడ్డుకు ఎక్కడం సరికాదు. రాజాసింగ్ కు ఇబ్బందులుండొచ్చు. బాధ ఉండొచ్చు. ఆయన కమిట్ మెంట్ ఉన్న నాయకుడు. హిందుత్వవాది. చాలా మంచి వ్యక్తి. అనేక రకాలుగా ధర్మం కోసం పోరాడుతూ ఇబ్బంది పడ్డారు. ఆయన మావాడు. ఆయనతో నిన్న మాట్లాడిన. ఇకపైనా మాట్లాడతా. ఎందుకంటే మా పార్టీ నాయకుడు.

# మజ్లిస్ బలం పెంచుకుంటోంది

## జాగ్రత్త పడకపోతే డేంజర్

- రేవంత్ మజ్లిస్ పార్టీ చేతిలో కీలు బొమ్మగా మారారు
- తెలంగాణలో మనం పవర్ లోకి రావాలి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, మహా :** మజ్లిస్ చాపకింద నీరులా బలాన్ని పెంచుకుంటుందని.. జాగ్రత్త పడకపోతే రాష్ట్రంలో మజ్లిస్ పుంజుకుంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మన ప్రధాన శత్రువు మజ్లీస్ పార్టీ.. బీజేపీని ఓడించేందుకు ఆ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు. మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా భరత్ గౌడ్ శనివారం బాధ్యతలు చేపట్టాడు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కిషన్ రెడ్డి ప్రసంగించారు. బీఆర్ఎస్‌తో పదేళ్లు అంటకాగిన ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తో కలిసిందని.. అధికారం ఎక్కడుంటే ఆ పార్టీ వారి వంచన చేరుతుందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మజ్లిస్ పార్టీ చేతిలో కీలు బొమ్మగా మారారని.. మజ్లిస్ పార్టీ అనుమతి లేకుండా ఓల్డ్ సిటీలోకి ప్రవేశించే పరిస్థితి లేదని ఫైర్ అయ్యారు. మజ్లీస్ పార్టీకి వ్యతిరేకంగా పోరాడి.. దాని కోరలు పీకాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రం అభివృద్ధి వేగంగా జరుగుతుంది. అదే కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాలు దివాళా తీసే పరిస్థితి నెలకొందన్నారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలన, 14 నెలల కాంగ్రెస్ పాలన ప్రజలు చూసి విసిగిపోయారు. సీఎం రేవంత్ మాటలు కోటలు దాటుతాయి కానీ పనులు సచివాలయం కూడా దాటట్లేదని ఎద్దేవా చేశారు.

### సాధారణ కార్యకర్తలకు కూడా బాధ్యతలు

బీజేపీలో సాధారణ కార్యకర్తలకు కూడా బాధ్యతలు, పదవులు కూడా లభిస్తాయని కిషన్ రెడ్డి చెప్పారు. సామాన్య కార్యకర్తలకు కూడా కీలక పదవులు ఇవ్వడం కేవలం బీజేపీకే సాధ్యమన్నారు. భరత్ గౌడ్ కుటుంబం ఎన్నో ఏండ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న కుటుంబం.. భరత్ తండ్రి మైసయ్య నేను ఎన్నో యేండ్లు కలిసి పని చేశామని గుర్తు చేశారు. మొదట ఆయన పై కాల్పులు జరిపినప్పుడు సెక్యూరిటీ పెంచామని.. ఆ తర్వాత దురదృష్టవశాత్తు నక్సలైట్ల చేతిలో మైసయ్య మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో మనం ఇప్పటి వరకు అధికారంలోకి రాలేదు..ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా బీజేపీ మెజార్టీ స్థానాల్లో గెలిచే విధంగా పని చేయాలని సూచించారు.



మార్చిలో కేంద్రానికి సెకండ్ ఫేజ్

# మెట్రో డీపీఆర్

- హైదరాబాద్ రూపురేఖలనే మార్చే కొత్త మెట్రో మార్గాలు
- సిటీకి నలువైపులా మెట్రో
- సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షను నెరవేర్చే దిశగా విస్తరణ కార్యక్రమాలు
- ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

**హైదరాబాద్, మహా :** కొత్త మెట్రో మార్గాల డీపీఆర్ మార్చి నాటికి సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని, హైదరాబాద్‌ని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షను నెరవేర్చే దిశగా మెట్రో రైల్ విస్తరణ కార్యక్రమాలను చేపడుతున్నట్టు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. పర్యావరణ హితంగా హైదరాబాద్ ఉండాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసి) గ్రీన్ తెలంగాణ సమ్మిట్ 2025లో భాగంగా శనివారం జరిగిన గ్రీన్ క్రూసేడర్స్ కార్యక్రమంలో ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్, శామీర్ పేట్, ఫ్యూచర్ సిటీ మార్గాల్లో రాబోయే మెట్రో కారిడార్లకుసంబంధించి డీపీఆర్ మార్చి కల్లా సిద్ధం చేసి కేంద్రానికి పంపుతామని వెల్లడించారు. కొత్త మెట్రో మార్గాలు హైదరాబాద్ రూపురేఖలనే మార్చి వేస్తాయని ఆయన తెలిపారు. హైదరాబాద్ నాలుగు వైపులా మెట్రో రైల్ నడపాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకూ అనుగుణంగా తగిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని వెల్లడించారు. ఈ అభివృద్ధి ద్వారా హైదరాబాద్ అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన హరిత నగరంగా మారబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పలు ప్రాజెక్టులు హరితమయంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ఐజీబీసీలలో గ్రీన్ క్రూసేడర్స్‌గా నమోదు చేసుకున్న వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలకు నమోదు పాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలోఐజీబీసి నేషనల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, హైదరాబాద్ చైర్మన్ జి.శ్రీనివాస మూర్తి, క్రెడాయ్ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ వి.రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఎనర్జీ దిశగా హైదరాబాద్

## రాష్ట్రంలో బిల్డర్స్ కు సంపూర్ణ సహకారం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

(మొదటిపేజీ తరువాయి)

మా ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా ఎంవోయూ ఈ రోజు చేసుకున్నామని వెల్లడించారు. ప్రపంచంలోనే ఇది తొలి నెట్ జీరో సిటీ కాబోతుందని తెలిపారు. సబ్సీడీలు ఇస్తే రియల్ ఎస్టేట్ రంగం మరింత విస్తరించేదంటున్నారని... అయితే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే మా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. బిల్డర్స్ కు కావాలసిన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రీన్ ఎనర్జీ దిశగా హైదరాబాద్ నగరాన్ని తీర్చి దిద్దేందుకు ఎలక్ట్రిక్ వెహికల్స్ విధానం తెచ్చామని..రెవెన్యూ తగ్గినా వాటికి రాయితీలు ఇస్తున్నామన్నారు. డీజిల్ వాహనాలను క్రమంగా ఈవీలుగా మార్చే ప్రక్రియను ప్రోత్సహిస్తుందన్నారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని మైలురాయిగా చేపట్టామని..ఎంత ఖర్చయినా దీన్ని అమలు చేసి తీరుతామన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025ను మా ప్రభుత్వం అమలు చేస్తున్న క్రమంలో దావోస్ నుంచి



1లక్ష 80వే కోట్ల పెట్టుబడులు వచ్చాయని..మరిన్ని పెట్టుబడులు వస్తాయన్నారు. 2030కల్లా 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా పెట్టుకున్నామని ..2035కల్లా 40వేల మెగావాట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధికి రోడ్లు, లింక్, ఎలివేషన్ రోడ్లు, ఫ్లైవోర్లు, మెట్రోల విస్తరణ చేపట్టనున్నామని..పరిపాలన సంస్కరణలు కూడా జోడించి తెలంగాణ రైజింగ్ దిశగా నగరాన్ని ముందుకు తీసుకెలుతామన్నారు.



# మీనాక్షీ నటరాజన్‌కు కంది శుభాకాంక్షలు

## ఆమె పనితీరు అందరికీ ఆదర్శమంటూ కితాబు

**మహా, హైదరాబాద్:** రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్‌కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆదిలాబాద్ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్ నియామకం మంచి పరిణామమని అన్నారు. ఆమె అత్యంత నిజాయితీ గల నేత అని, అతి సామాన్య జీవితాన్ని గడుపుతూ అందరికీ ఆదర్శంగా ఉండే నాయకురాలు ఆయన పేర్కొన్నారు. ఆమె పనితీరు అందరికీ ఆదర్శమని అన్నారు. మీనాక్షి నటరాజన ఇన్‌చార్జిగా రావడం సంతోషంగా ఉందన్నారు. మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఇది వరకు పనిచేసిన దీపాదాస్ మున్షి పార్టీని పటిష్టం చేయడంలో ఎంతో కృషి చేశారని కంది శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు.

# ఐటీ ట్రైనింగ్‌లో మేటి.. ఇన్ఫినిటీ

## టాప్10 ఐటీ సంస్థల్లో ఉద్యోగస్తులుగా రాణిస్తున్న విద్యార్థులు

### పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేలా తీర్చిదిద్దుతున్న ఇన్ఫినిటీ

### 350 మందికి పైగా ఉపాధి అవకాశాలు



**మహా, హైదరాబాద్ :** విద్యార్థులను ప్రతిభావంతులుగా మార్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది ఇన్ఫినిటీ మెగా టెక్నాలజీస్. గత రెండు సంవత్సరాలలో ఈ ఇన్‌స్టిట్యూట్ నుంచి 350 మంది విద్యార్థులు దేశంలోని పెద్ద పెద్ద ఐటీ సంస్థలలో రాణిస్తున్నారు. అజ్యూర్, డివోప్స్, సాప్, ఏఐ& డేటా సైన్స్, పైథాన్, జీసీపీ, జావా, డేటా అనలిటిక్స్, ఏడబ్ల్యూఎస్, ఫుల్ స్టాక్ డెవలపర్ కోర్సులలో ట్రైనింగ్ ఇస్తున్నారు. ఇన్ఫినిటీ మెగా టెక్నాలజీస్‌లో చేరిన విద్యార్థులకు ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ క్లాసులు కూడా నిర్వహిస్తున్నారు. మోక్ ఇంటర్వ్యూస్, వీక్లి అసెస్ మెంట్స్, డైలీ ల్యాబ్స్ నిర్వహించి విద్యార్థులను ఐటీలో పోటీని ఎదుర్కొని నిలబడేందుకు సన్నద్ధం చేస్తున్నారు. రెస్యూమ్ ప్రిపరేషన్, ఇంటర్వ్యూ డ్రైవ్స్ రిఫరల్, రియల్ టైమ్ ఇంటర్న్‌షిప్‌తో పాటు 100 శాతం ప్లేస్‌మెంట్ అసిస్టెంట్స్ కూడా విద్యార్థులకు దొరుకుతుంది. కాగ్నిజెంట్, టెక్ మహేంద్ర, క్యాప్ జెమిని, టీసీఎస్, ఎల్&టీ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలలో ఇన్ఫినిటీ మెగా టెక్నాలజీస్ స్యూడెంట్స్ ఉద్యోగస్తులుగా ఉన్నారు. బీటెక్, డిగ్రీ, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ చేసినా విద్యార్థులు ఈ కోర్సులకు అర్హులు. అయితే ఇన్ఫినిటీ మెగా టెక్నాలజీస్ సంస్థ లైఫ్ సైన్స్ కోర్సులను ఇన్ఫినిటీ మెగా లైఫ్ సైన్సెస్ పేరుతో ప్రారంభించింది. మెడికల్ కోడింగ్, సీపీసీ, సిఐసీ, సీఆర్సీ, సీసీఎస్, సీపీటీ, ఐసీడీ 10 సీఎమ్, హెచ్‌సీసీ వంటి కోర్సులతో విద్యార్థులకు మరెన్నో ఉపాధి అవకాశాలను కల్పించనుంది. బీఎస్సీ, ఎంఎస్సీ, ఏదైనా సైన్స్ డిగ్రీ, నర్సింగ్ డిగ్రీలు ఇలా మెడికల్‌కు సంబంధించిన ఏ విద్యార్థులైన లైఫ్ సైన్సెస్ కోర్సులలో జాయిన్ అయ్యి అద్భుతమైన ఉద్యోగావకాశాలను పొందవచ్చు. ఈ కోర్సులలో జాయిన్ అవ్వటానికి 7382427742, 7382314128 నంబర్లకు సంప్రదించవలసిందిగా నిర్వాహకులు కోరారు.


# తెలంగాణను ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారు

## రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి విమర్శలు

**నల్గొండ, మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు.

# రేవంత్‌ను పీకేస్తుండ్రు

## మాజీ మంత్రి ఎర్రబెల్లి సంచలన వ్యాఖ్యలు



**వరంగల్, మహా:** కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలో రేవంత్ రెడ్డి ని ఏకంగా పార్టీ నుంచి సస్పెండ్ చేయబోతోందని బీఆర్ఎస్ ముఖ్యనేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను అసందర్భంగా ఏది పడితే అది మాట్లాడే వాడిని కాదని, తాను చెప్పింది ఎన్నడూ తప్పు కాలేదని కామెంట్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ లో రోజురోజుకు ముసలం ముదురుతోందని సీఎం రేవంత్ రెడ్డి పై 25 నుంచి 30 మంది ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో రగిలిపో తున్నారని తెలిపారు. నిన్నటి వరకు వరకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా కొనసాగిన దీపాదాస్ మున్షీ ని రేవంత్ రెడ్డి మేనేజ్ చేస్తున్నారనే ఆమెను ఆ పోస్టు నుంచి తప్పించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ అధిష్టాన పెద్దలు రాష్ట్రంలోని అన్ని పరిణామాలను సైలెంట్‌గా గమనిస్తున్నారని.. త్వరలోనే రేవంత్ రెడ్డిని సీఎం పోస్టు కూడా పీకేస్తారని అన్నారు. అయితే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ని బ్రతిమాలుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.. ఏఐసీసీ పెద్దల మెప్పు కోసమే మాజీ సీఎం కేసీఆర్ తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ పై వరుసగా పదునైన విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల విషయంలో సంచలన తీర్పు రాబోతోందని, 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం పక్కా అని ఎర్రబెల్లి దయాకర్ అన్నారు.


EDITORIAL సంపాదకీయం

# తెలంగాణను బద్నాం చేసే కుట్ర

**పార్లమెంట్ లో కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ అప్పుల ఊబిలో కూరుకుపోయిందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మిగులు రాష్ట్రం తెలంగాణ అప్పుల ఊబిలో ఎందుకు కూరుకుపోయింది? తెలంగాణ అప్పుల్లో కూరుకుపోకుండా కేంద్రం ఏం చర్యలు చేపట్టింది?మేం చర్యలు చేపట్టినా.. తెలంగాణ ఊబిలోకి వెళ్తూనే ఉందని నిర్మలమ్మ ఎందుకంది? నిర్మల వ్యాఖ్యల వెనక తెలంగాణను బద్నాం చేసే కుట్ర ఉందా? కేంద్రం తెలంగాణను వైఫల్యరాష్ట్రంగా ముద్రవేయాలన్న కుట్ర చేస్తున్నదా? అన్న అనుమానాలను తెలంగాణ వాదులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెలంగాణ నుండి వచ్చే ప్రశ్నలకు కేంద్ర పెద్దలు ఈ స్థాయిలో స్పందించిన దాఖలాలు లేవు. మద్యం వినియోగం విషయంలోనూ పార్లమెంట్ వేదికగా ప్రశ్నలు అనుమతించి సమాధానాలు చెప్పడం వెనుక అనుమానం రేకెత్తించే వ్యూహాలు కనబడుతున్నాయి.**



కంది రామచంద్రారెడ్డి
వీకెండ్ అనాలసిస్




ధనిక రాష్ట్రం తెలంగాణ.. అప్పుల కుప్పగా మారిందని, కేంద్రం చర్యలు చేపట్టినా అప్పుల ఊబిలోకి వెళ్తూనే ఉందని రాజ్యసభ సాక్షిగా కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. నిర్మలా సీతారామన్ ప్రత్యేక ఉద్దేశ్యంతోనే ఆ ప్రకటన చేశారని తేటతెల్లమవుతోంది. తెలంగాణను బద్నాం చేసే కుట్రకు నిర్మల తెరతీసిందని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణకు ఏమిచ్చారు అంటూ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణు కాచౌదరి ఫైర్ కావడంతోనే కౌంటర్ గా నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో తెలంగాణకు, హైదరాబాద్ కు ఎంతో ప్రత్యేకతలు ఉన్నాయి. ఆర్థికంగానూ స్వయం సమృద్ధి కలిగిన రాష్ట్రం. ఉచితాలతో పాలకులు ఖజానాను గుల్లచేస్తున్నా.. ఫీనిక్స్ లా వేగంగా కోలుకుని పరుగెత్తగలిగే సామర్థ్యం తెలంగాణ సొంతం. సహజవనరుల, భౌతిక స్థితులే తెలంగాణ ఆత్మవిశ్వాసానికి కారణం. తాను ఏ ప్రభుత్వాన్ని నిందించడం లేదంటూనే మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ అప్పులకుప్పగా మారిందని నిర్మల వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఎంతో చేశామని, ఏం చేయలేదనడం అబద్దమంటూనే చేసిన వ్యాఖ్యల్లో ఎదురుదాడే తప్ప తెలంగాణకు జరిగిన అదనపు మేలేమీ లేదు. తెలంగాణకు కేంద్రం గుండుసున్నా ఇచ్చిందని తొమ్మిదేళ్ళుగా బిఆర్ఎస్, గాడిదగుడ్డే ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ నిరసనలు చేపడుతున్నాయి. విభజన హామీలు కూడా దశాబ్దకాలమైనా ఇంకా నెరవేరని పరిస్థితులు కళ్ళముందున్నాయి. మరోవైపు ఎపికి దాదాపు రూ.12వేల కోట్లు ప్రత్యేకంగా కేటాయించిన బడ్జెట్ లో తెలంగాణకు చూపిన రిక్తహస్తం ప్రజలు నిర్మలమ్మ బడ్జెట్ ప్రసంగం ద్వారానే తెలుసుకున్నారు.

ఆర్‌బీఐ 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్2024 ప్రకారం తెలంగాణ అప్పులు రూ.5.24 లక్షల కోట్లు. ఈ మొత్తంలో బడ్జెట్ పరంగా తీసుకున్న అప్పులు, వివిధ కార్పొరేషన్ల పేరుతో సేకరించిన గ్యారెంటీ రుణాలు, కేంద్రం నుండి సేకరించిన డిపాజిట్లు ఉన్నాయని ఆర్ బిఐ తెలిపింది. 2023 డిసెంబర్ నుంచి 2024 నవంబర్ నెలాఖరు వరకూ రాష్ట్ర ప్రభుత్వం రూ.52,118 కోట్ల మేర అప్పులు చేసింది. అదే సమయంలో వడ్డీలు, కిస్తీల కింద చేసిన చెల్లింపులు రూ.64,516 కోట్లు చేసినట్లు తెలంగాణ అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. సగటున ప్రతీ నెలా వడ్డీ చెల్లింపుల కోసం అప్పులు చేస్తూ పాత సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ, కొత్త పథకాల అమలుకు సర్కారు ప్రయత్నాలు చేస్తున్నది. నెలనెలా జీతాలు, ఫించన్లకు కటకట పరిస్థితులున్న తెలంగాణలో ఆర్థిక పునరుజ్జీవనానికి, పురోగతికి మరిన్ని చర్యలు అవసరం. తెలంగాణ లాంటి అద్భుత వాణిజ్య వనరులున్న రాష్ట్రానికి ఇదేమంత పెద్ద కష్టం కాదు. తెలంగాణకు పోటీపడి ప్రకటిస్తున్న ఉచితాలే గుదిబండగా మారుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ప్రభుత్వాలు భారీ మొత్తంలో అప్పులు చేస్తుండటంతో ఆ రుణాలు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడిపై భారీగా రుణభారం పెరుగుతోంది. దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న తెలంగాణకు కేంద్రం అవసరమైన స్థాయిలో వెన్నుదన్నుగా నిలవడం లేదు. తెలంగాణ లాంటి రాష్ట్రాలకు ప్రోత్సాహమిస్తే సంపద సృష్టిలో మరింతగా దూసుకుపోతాయి.

> “ తాను ఏ ప్రభుత్వాన్ని నిందించడం లేదంటూనే మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణ అప్పులకుప్పగా మారిందని నిర్మల వ్యాఖ్యానించారు. తెలంగాణకు ఎంతో చేశామని, ఏం చేయలేదనడం అబద్దమంటూనే చేసిన వ్యాఖ్యల్లో ఎదురుదాడే తప్ప తెలంగాణకు జరిగిన అదనపు మేలేమీ లేదు. తెలంగాణకు కేంద్రం గుండుసున్నా ఇచ్చిందని తొమ్మిదేళ్ళుగా బిఆర్ఎస్, గాడిదగుడ్డే ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ నిరసనలు చేపడుతున్నాయి. విభజన హామీలు కూడా దశాబ్దకాలమైనా ఇంకా నెరవేరని పరిస్థితులు కళ్ళముందున్నాయి.

రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ, నిజామాబాద్లో పసుపు బోర్డు, వరంగల్లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, మెదక్ జహీరాబాద్‌లో ఇండస్ట్రియల్ నోడల్ పాయింట్, ములుగులో సమ్మక్కసారక్క గిరిజన వర్సిటీ, బీబీనగర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రి లాంటివి మంజూరు చేసినట్లు నిర్మలమ్మ రాజ్యసభలో ప్రకటించారు. ఈ ఏడాది తెలంగాణలో రైల్వేకు రూ.5,337 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దేశంలో రైల్వేకు అత్యధిక ఆదాయమిచ్చే రాష్ట్రాలలో తెలంగాణ ఒకటి. పీఎం ఆవాస్ యోజన పథకంలో పట్టణాల్లో 2 లక్షల ఇళ్లు మంజూరుచేపినట్లు పేర్కొంటున్నారు. అప్పులు నిజం.. సాయం నిజమన్న మాటల పరమార్థం తెలంగాణ వైపు రాజకీయచూపు కనబడుతోంది. మోదీని మించిన వ్యాపార వ్యూహాలు నిర్మలమ్మ సొంతం. రాబడి తెచ్చే పనులకు తప్ప.. ఊరికే నిధులు రావు అన్న సూత్రం కేంద్ర పెద్దలు పక్కాగా అమలుచేస్తున్న విషయం పదకొండేళ్ళుగా చూస్తున్నదే. తెలంగాణకు విభజన హామీలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి. తెలంగాణ గ్రోత్ కు కేంద్రం ఇంజన్ లా పనిచేయాల్సిన అవసరముంది. గతంలోని ప్రభుత్వం కేంద్రంపై పోరాడింది. ప్రస్తుత ప్రభుత్వం నిధుల కోసం వినతులు, సంప్రదింపులు చేస్తోంది. ఢిల్లీ ఫలితాల తర్వాత ఇతర రాష్ట్రాల విజయాల కోసం కేంద్రం బీజం వేయడం ప్రారంభించింది. తెలంగాణకు వైఫల్య ముద్ర వేసే కుట్రగా రాజ్యసభలో నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటనను తెలంగాణ వాదులు విశ్లేషిస్తున్నారు. ఓవైపు కులాల లెక్కల కుస్తీలు, ఇంకో వైపు వైఫల్య ముద్ర ప్రయోగాలతో తెలంగాణలో రాజకీయ సామాజిక సమీకరణలు ఏ విధంగా ప్రభావానికి గురవుతాయో చూడాల్సిన అవసరముంది.

> “ ధనిక రాష్ట్రం తెలంగాణ.. అప్పుల కుప్పగా మారిందని, కేంద్రం చర్యలు చేపట్టినా అప్పుల ఊబిలోకి వెళ్తూనే ఉందని రాజ్యసభ సాక్షిగా కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. నిర్మలా సీతారామన్ ప్రత్యేక ఉద్దేశ్యంతోనే ఆ ప్రకటన చేశారని తేటతెల్లమవుతోంది. తెలంగాణను బద్నాం చేసే కుట్రకు నిర్మల తెరతీసిందని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. తెలంగాణకు ఏమిచ్చారు అంటూ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి ఫైర్ కావడంతోనే కౌంటర్ గా నిర్మలా సీతారామన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

> “ దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న తెలంగాణకు కేంద్రం అవసరమైన స్థాయిలో వెన్నుదన్నుగా నిలవడం లేదన్న అభిప్రాయం వ్యాపించి ఉంది. తెలంగాణ లాంటి రాష్ట్రాలకు ప్రోత్సాహమిస్తే సంపద సృష్టిలో మరింతగా దూసుకుపోతాయి.

> “ **అప్పులు నిజం..** సాయం నిజమన్న నిర్మలమ్మ మాటల వెనుక పరమార్థం తెలంగాణ వైపు రాజకీయచూపు కనబడుతోంది. మోదీని మించిన వ్యాపార వ్యూహాలు నిర్మలమ్మ సొంతం. రాబడి తెచ్చే పనులకు తప్ప.. ఊరికే నిధులు రావు అన్న సూత్రం కేంద్ర పెద్దలు పక్కాగా అమలుచేస్తున్న విషయం పదకొండేళ్ళుగా చూస్తున్నదే. తెలంగాణకు విభజన హామీలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయి. తెలంగాణ గ్రోత్ కు కేంద్రం ఇంజన్ లా పనిచేయాల్సిన అవసరముందన్నది ప్రజల ఆకాంక్ష.

# పెరుగుతున్న మతోన్మాద ప్రమాదం!?

ఢిల్లీ ఎన్నికలలో షాప్టు హిందూత్వ వాది, హనుమాన్ భక్తుడు అరవింద్ కేజ్రీవాల్ ఓటమి తర్వాత వెనువెంటనే ,తెలంగాణ లో ప్రసిద్ధ వైష్ణవ ఆలయం చిలుకూరి వెంకటేశ్వరస్వామి ఆలయ పూజారి,విజ్ఞానంవివేకం కలగలిసిన వైష్ణవ భక్తుడు రంగరాజన్ గారి మీద రామరాజ్యం పేరుతో ఒక మత గుంపు చేసిన దాడి ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను ఓ కుదుపు కుదిపింది.ఆర్ యస్ యస్ సంస్థ ఈసంఘటన ఖండించినప్పటికీ పెరుగు తున్న మత అసహనానికి ప్రతీక గానే ఈసంఘటన చూడాలసి ఉంది.ఈరెండుసంఘటనలు యాదృచ్ఛిక మే కావచ్చు నేమో కానీ,పెరుగుతున్న మత అసహనాలకు,మతంరాజకీయాలతో చెట్టాపట్టాలేసుకొనితిరుగుతున్న,ముడిపడి ఉన్న ఘటనలే? ఉత్తర భారతదేశంలో ఉన్న మతఅసహనం గానీ, మతోన్మాద రాజకీయ ప్రభావాలు కానీ, దక్షిణ భారతదేశంలో అంత త్వరగా విస్తరించే అవకాశాలు లేవు! ఎందుకంటే, ద్రవిడ సంస్కృతి ఇక్కడ వేళ్ళు ఊనడం, తెలంగాణా సాయుధ రైతాంగ పోరాట నేల కావడం,వామపక్ష రాజకీయ భావజాలం వ్యాప్తి చెందడం లాంటి చారిత్రిక అంశాలు అందుకు అవకాశం కల్పించలేదు. అయితే,మతరాజకీయ పునాదులు తెలుగు రాష్ట్రలలో లేవా?అంటే ఉన్నాయి.ఉమ్మడి తెలుగు రాష్ట్రలలో రాజకీయ ఎత్తులు, జిత్తులు మత సంస్కృతి చుట్టూ చక్కెర్లు కొట్టడం రానున్న ప్రమాద ఘంటికలకు సూచనలుమాత్రమే?ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రథం కాల్చివేత సంఘటన ,కల్తీ లడ్డూ వివాదం, ఈకోణం నుండే వచ్చిన సనాతనధర్మ ప్రచారం రాజకీయ వేదిక ఎక్కడం మనం చూడవచ్చును. ఇక తెలంగాణా విషయానికి వస్తే గత 60 ఏళ్ళు పైగా హైదరాబాద్ లో నెలకొన్న మత ఘర్షణలు అనేవి అటు యంఐయం, ఇటు బిజేపి రాజకీయ పునాదులు నిలబెడుతూ వస్తున్నాయి.ఇక పూర్తిగా గిరిజన ప్రాంతం అయిన అదిలాబాద్ జిల్లా బోద్,నిర్మల్ ప్రాంతాలలో చెలరేగిన చిన్నా,చితక మత ఘర్షణలు మతరాజకీయ సమీకరణకు బలోపేతం కు దారితీసి తెలంగాణా లో బారతీయ జనతాపార్టీ బలాన్ని స్థిరీకరింపచేశాయి.గతశాసనసభ, పార్లమెంటు ఎన్నికలఫలితాలే అందుకు తార్కాణం,ప్రభల ఉదాహరణ కూడా.ఇక పోతే తెలంగాణా రాష్ట్రం లోని భద్రాచలం రామాలయం చరిత్ర మతఘర్శనలకు ఏనాడు చోటు ఇవ్వలేదు. పైగా శ్రీరామనవమి, పీర్ల పండుగ ఉత్సవాలలో హిందూ, ముస్లీం, క్రైస్తవులు అనే తేడాలేకుండా గ్రామీణ ప్రాంతాల్లో భాగస్వామ్యం ఉంది.ఇదిమతసమరస్యతకు ప్రతీక! అయితే, ఇటీవలికాలంలో రాజకీయ కలుషిత వాతావరణం మతసామరస్యం తను దెబ్బతీస్తుంది.




అయోధ్య రామమందిర నిర్మాణం తర్వాత భద్రాచలం కు ఉత్తరాది రాష్ట్రాల నుండి నాగ సాధువులు పేరుతో ఖరీదైన వాహనాల ద్వారా యాత్రలు జరిగాయి.నిజమైన సాదువులా?నకిలీ లో తెలియదు కానీ, దారిపొడుగునా వ్యాపారుల పై దందాలు చేసి వేల రూపాయలు దండుకు పోయారు.చిలుకూరు బాలాజీ దేవాలయం పూజారి విషయంలో కూడా ఇలాంటి గుండాగుంపులే 'రామరాజ్యం 'ముసుగులో దాడి చేసినట్లు అవగతం అవుతుంది.ఇక ఇక్కడో విషయం మనం నిర్మొహమాటంగా చెప్పుకోవాలసి ఉంది.మతోన్మధం విషయానికి వచ్చినప్పుడు ఒక్క హిందూ మతం నుండి ఉద్భవించిన కుక్క మూతి పిందెల గురించి మాట్లాడుకోవడమే కాదు?అన్య మతాల్లో ఇదే పెడదోరణులు,బలవంతపు వసూళ్లు ఉన్నాయి. మనం తప్పనిసరిగా వాటి గురించి ఆలోచించాలి. తెలంణాలోకూడా వివిధ రకాల చర్చిల పేరుతో ప్రజలలో అశాస్త్రీయత, మూఢనమ్మకాలు పెంచి , ప్రచారం చేసి పాస్టర్ల పేరుతో నిలువుదోపిడీ చేస్తున్నారు.ఈవాతావరణం తెలుగు రాష్ట్రంలలో బాగా పెరిగింది?ఇదంతా దేవుడు,మతం పేరుతోనే జరుగుతుంది.ఒకప్పుడు క్రిష్టియన్ మతం మంచి విద్యాసంస్థలు, ఆస్పత్రులు స్థాపించి అన్ని వర్గాల ప్రజలకు, అన్ని మతాల ప్రజలకు స్వచ్ఛంద సేవలు అందించి మానవతా మూర్తిమత్వం ఉన్న స్థలాలుగా బాసిల్లాయి.ఆదరణపొందాయి.నేడు వీధికి నాలుగు రకాల చర్చీలు!?అదే క్రిష్టియన్ పేరుతో హిందువుల నైవేద్యం, ఆహారం తినకూడదని మత ఆంక్షలు విధించి మతమార్పిడిలు జరిపిస్తున్నారు. అలాగే ముస్లీం మతంలో కూడా ముజావర్ పేరుతో దెయ్యాలు వదిలించడం లాంటికృత్యాలు అక్కడక్కడా చేస్తున్నారు.ఇవి కూడా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలలో మత ఉగ్రవాదం వేళ్ళూనడానికి కూడా బలమైన కారణం అయ్యే అవకాశం ఉంది.ఇకపోతే మతం అనేది వ్యక్తి గత విశ్వాసం మాత్రమే కానీ ఇప్పుడు అది సామూహిక రూపం ధరించింది.కొన్ని రకాల రాజకీయ స్వార్థం కూడా మాత భావాలకు నారు, నీరు అందిస్తూ ఉంది. రాజకీయపక్షాల ఓట్ల వేటలో అనుచితం మరచిన ఉచిత పథకాలలో మౌల్వీలు,పాస్టర్లు,పూజారులకు గౌరవ వేతనాలు, జీవనభృతి కల్పించడం అనే అంశం దారుణమైన రాజకీయ ఎత్తుగడ మాత్రమే! ఇది రాజ్యాంగ విరుద్ధం కూడానూ!రాజకీయాలతో సంబంధం లేని మతాన్ని తెచ్చి రాజకీయాలుకు అంట గట్టే విదానం ఇది.ఏమత విశ్వాసాలు కలిగిన గుడులు,మసీదు,చర్చిల నిర్వాహణ ఆయా వర్గాలకు అవి పుట్టిన తీరుకు,ఆయా వర్గాల విశ్వాసాలకు వదిలివేయడమే నిజమైన లౌకిక తత్వం అవుతుంది.అంతేకానీ,ఆదాయం ఉన్న మతసంస్థలనిర్వాహణ ప్రభుత్వాలు తీసుకోవడం,వాటికి పాలకవర్గాలు నియామకం లాంటి రాజకీయ చర్యలు సైతం రాజకీయాలకు మతం తో ఉన్న పీఠముడికి సజీవసాక్ష్యాలే?

ఒకవైపు వ్యక్తిగత విశ్వాసంగా ఉండాల్సిన మతాన్ని కలుషితం చేసి రాజకీయ అగ్నికి ఆజ్యం గా వాడుకునే చర్యలు మాననంతవరకు రాజకీయాలు నుండి మతం ను వేరుచేసి చూడలేము.సామూహిక అనాలోచిత లాభం మతం ద్వారా జరుగుతుంది అన్న భావన నుండి,స్వార్థం రాజకీయాలనుండి బయటపడనంత కాలం ఈ మతోన్మధ చర్యలు, జాడ్యం భరించక తప్పని స్థితి.మతం ఒక వ్యక్తిగత విశ్వాసాల ప్రొది, కొందరువ్యక్తుల సామూహిక, సాంస్కృతిక జీవన విధానమే తప్ప!అది రాజకీయ లక్ష్యం కాకూడదు అనిబావించిన నాడు మాత్రమే మతసామరస్యత కాపాడబడుతుంది.అప్పుడు మాత్రమేచిలుకూరి బాలాజీ దేవాలయం పూజారి రంగరాజన్ లాంటి వారిపై జరిగిన దాడులులాంటివి కనుమరుగు అవుతాయి.రాజకీయ స్వార్థం విషపూరితం అయిన దానికి ఆనవాళ్ళు?ప్రబల తార్కాణం !మతకవచం ధరించిన రాజకీయ ఊసరవెళ్ళులు మాత్రమే! పరిదిమించిన మతరాజకీయబావజాలం పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఏమతం పేరుతో ప్రజలపై జరిగే దాడి నైనా వ్యతిరేకించాలి దీనిపై ఉద్యమించాల్సిన, చైతన్య పరచాలసిన అవసరం మాత్రం 'మనిషి' అన్న ప్రతిఒక్కరి పైనా ఉంది.కనుక ఉభయ తెలుగు రాష్ట్ర లలొ మతదురహంకారం, రాజకీయాలు నుండి ప్రజలను కాపాడుకోవాల్సిన అవసరం లౌకిక, ప్రజాస్వామ్య వాదులందరి పై ఉందిఅదే నిజమైన సెక్యులరిజం ఇప్పుడు!



ఎన్.తిర్మల్, సీనియర్ జర్నలిస్టు
సెల్:9441864514.

**రచనలకు ఆహ్వానం**

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
9247580946

# రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, మహా:** నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్ల భవనాల శాఖ ద్వారా మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్, రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్లపై గుంతలకు మరమ్మతులు, రోడ్లు నవీకరణ, అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వరదల సమయంలో దెబ్బతిన్న నర్సంపేట నెక్కొండ రోడ్డు ను , నెక్కొండ గూడూరు రోడ్డు, కేసముద్రం నెక్కొండ రోడ్, లను పరిశీలించి రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. వెంకటాపూర్ గ్రామం సమీపంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలిగిన రెండు లో లెవెల్ కాజ్వే లను, రోడ్డు ఆనకట్ట పై వేసిన పైపులైను పరిశీలించి వెంటనే బిటి సర్ఫేసింగ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా హనుమకొండ నర్సంపేట మహబూబాబాద్ నర్సంపేట రోడ్డును, పాకాల రోడ్డును కూడా మరమ్మత్తులకు ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా రోడ్ల భవనాల శాఖ డీఈ రమాదేవి, ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకిన మహిళను కాపాడిన కానిస్టేబుల్ జగదీష్

**అతని ధైర్యసాహసాలకు అభినందించిన ఉన్నతాధికారులు**



**ఇబ్రహీంపట్నం, మహా:** ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన తాటిపల్లి అంజమ్మ (50)ను ఎస్డిఆర్ఎఫ్ పోలీసులు శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో కాపాడారు మూడవ బెటాలియన్ కు సంబంధించిన ఎస్డిఆర్ఎఫ్ కానిస్టేబుల్ ఎం జగదీష్, కొన ఊపిరితో ఉన్న ఆ మహిళను గమనించి కాపాడేందుకు చెరువులో దూకి వడ్డుకు తీసుకువచ్చాడు. తనతో ఉన్న పోలీసు మిత్రులు జెపి వేణు, హెచ్ సి ప్రవీణ్, పిసీలు ముఖేష్, కార్తీక్, నాగు వీరందరూ కలిసి ఆ మహిళను చెరువు కట్ట మీదికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించి స్పృహ వచ్చిన తర్వాత పెట్రోలింగ్ పోలీసులకు అప్పగించారు. ఇంతటి ధైర్య సాహసాలు ప్రదర్శించి మహిళను కాపాడిన జగదీష్ ను మూడవ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషా, అడిషనల్ కమాండెంట్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఎస్డిఆర్ఎఫ్ ఇన్చార్జి ఓసి ఎం రమేష్ అభినందించారు.

# నిద్ర సరిగ్గా పోవడం లేదా..? అయితే శరీరంపై ఎలాంటి దుష్ప్రభావాలు పడతాయో తెలుసా..?

**మహా:** ప్రస్తుతం అధిక శాతం మంది కూర్చుని చేసే ఉద్యోగాలను నిర్వహిస్తున్నారు. చాలా మంది కూర్చునే ఎక్కువగా పనిచేస్తున్నారు. దీనికి తోడు నిత్యం అనేక సందర్భాల్లో తీవ్రమైన ఒత్తిడిని కూడా ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పని ఒత్తిడి, ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యల కారణంగా ఒత్తిడి బారిన పడుతున్నారు. దీంతో చాలా మందికి రాత్రి పూట నిద్ర సరిగ్గా పట్టడం లేదు. రాత్రి ఆలస్యంగా నిద్రిస్తున్నారు. ఉదయం కూడా ఆలస్యంగా నిద్ర లేస్తున్నారు. ఇది ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎప్పుడో ఒకసారి ఆలస్యంగా నిద్రిస్తే ఫర్వాలేదు. కానీ రోజూ ఆలస్యంగా నిద్రిస్తే మాత్రం శరీరంపై తీవ్ర దుష్పరిణామాలు ఉంటాయని వారు అంటున్నారు. ఆలస్యంగా నిద్రించడం వల్ల అనేక వ్యాధులు వస్తాయని, ప్రాణాల మీదకు వచ్చే అవకాశాలు కూడా ఉంటాయని వారు చెబుతున్నారు.

**హార్ట్ ఎటాక్ వచ్చే చాన్స్..**

రాత్రి పూట చాలా మందికి నిద్ర రావడం లేదు. దీంతో ఫోన్లను అదే పనిగా చూస్తున్నారు. ఇది కూడా ఆరోగ్యంపై తీవ్రమైన నెగెటివ్ ప్రభావాన్ని చూపిస్తోంది. నిద్ర తక్కువైతే శరీరంలో కార్టిసాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది ఒత్తిడికి సంబంధించిన హార్మోన్. దీర్ఘకాలంలో ఇది శరీరంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. దీని వల్ల ఆందోళన పెరుగుతుంది. మానసిక ప్రశాంతత అనేది ఉండదు. శరీరంలో కార్టిసాల్ మరీ ఎక్కువైతే గుండెపై ప్రభావం పడుతుంది. ఇది హార్ట్ ఎటాక్‌ను కలిగిస్తుంది. ప్రస్తుతం చాలా మంది ఉన్న పళంగా కుప్పకూలి కార్డియాక్ అరెస్ట్‌తో ఇందుకే చనిపోతున్నారు.

**ఇమ్యూనిటీ పవర్..**


మనం నిద్రించడం వల్ల మన శరీరం రీచార్జి అవుతుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థ మరమ్మత్తులు చేసుకుంటుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియా, వైరస్‌లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. కానీ నిద్ర తక్కువైతే రోగ నిరోధక వ్యవస్థ సరిగ్గా పనిచేయదు. దీంతో ఇమ్యూనిటీ సైతం తగ్గిపోతుంది. ఫలితంగా వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడే తెల్ల రక్త కణాలు తగ్గుతాయి. దీంతో తరచూ దగ్గు, జలుబు వంటి సమస్యల బారిన పడుతుంటారు. ఇలా జరుగుతుందంటే మీలో ఇమ్యూనిటీ తగ్గిందని అర్థం చేసుకోవాలి. ఇందుకు గాను మీరు నిద్ర సరిగ్గా పోతున్నారో లేదో చెక్ చేయాలి. ఇక సరిగ్గా నిద్రించకపోతే మెదడు పనితీరు కూడా మందగిస్తుంది. మెదడు యాక్టివ్‌గా పనిచేసే తత్వాన్ని కోల్పోతుంది. దీంతో రోజువారి పనులు చేయడం కూడా కష్టంగా మారుతుంది. ముఖ్యంగా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి నశిస్తాయి. దీంతో ఏ పనిపై ధ్యాస పెట్టలేకపోతుంటారు.




**హార్మోన్లపై ప్రభావం..**

మనం సరిగ్గా నిద్రిస్తే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. కానీ నిద్ర లేకపోతే ఇవి రెండూ కోల్పోవాల్సి వస్తుంది. దీంతో మతిమరుపు అధికమవుతుంది. మీకు తరచూ మతిమరుపు సమస్య వస్తుందంటే మీరు సరిగ్గా నిద్రపోతున్నారో లేదో ఒకసారి చెక్ చేసుకోండి. నిద్ర లేకపోతే నిద్రపోయే ప్రయత్నం చేయండి. అలాగే నిద్రలేకపోతే హార్మోన్లపై కూడా ప్రభావం పడుతుంది. దీంతో స్త్రీ, పురుషుల్లో శృంగారంపై ఆసక్తి తగ్గిపోతుంది. సంతానం కలిగే అవకాశాలు సన్నగిల్లిపోతాయి. నిద్రించకపోతే మెటబాలిజం కూడా ఎఫెక్ట్ అవుతుంది. దీంతో అధికంగా బరువు పెరుగుతారు. థైరాయిడ్, టైప్ 2 డయాబెటిస్ వంటి సమస్యలు వస్తాయి. సరిగ్గా నిద్రలేని వారి చర్మం త్వరగా ముడతలు పడుతుంది. వృద్ధాప్య ఛాయలు త్వరగా కనిపిస్తాయి. అందువల్ల నిద్ర మనకు చాలా ఆవశ్యకం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలి. మీరు గనక సరిగ్గా నిద్రపోకపోతే సైకియాట్రిస్ట్‌లను కలిసి చికిత్స తీసుకుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు.

## జీమెయిల్ స్టోరేజ్ ఫుల్ అయిందా? ఇలా సింపుల్ గా క్లియర్ చేయండి





**మహా:** ఉచితంగా లభించే 15 జీబీ స్టోరేజ్ జీమెయిల్, గూగుల్ డ్రైవ్, గూగుల్ ఫోటోస్ లకు షేర్ అవుతుండటంతో జీమెయిల్ యూజర్లు స్టోరేజ్ పరిమితులను ఎదుర్కొంటున్నారు. గరిష్ట పరిమితిని చేరుకున్నప్పుడు, ఇమెయిల్స్ పంపడం, స్వీకరించడం కష్టమవుతుంది. స్టోరేజీని క్రమం తప్పకుండా నిర్వహించడం వల్ల ఇలాంటి సమస్యలను నివారించవచ్చు. జీమెయిల్ స్టోరేజ్ ని క్లియర్ చేయడానికి కొన్ని ఎఫెక్టివ్ మార్గాలు ఉన్నాయి. అవేంటో ఇక్కడ చూద్దాం..

**ఈ స్టెప్స్ తో జీమెయిల్ స్టోరేజ్ క్లియర్:**

పెద్ద ఇమెయిల్ లను కనుగొనడానికి, జీమెయిల్ సెర్చ్ బార్ లో larger:10M అని టైప్ చేయండి. ఇది 10 MB కంటే ఎక్కువ అటాచ్ మెంట్ లతో ఇమెయిల్ లు స్క్రీన్ పై కనిపిస్తాయి. వాటిని బల్క్ గా డిలీట్ చేయవచ్చు. లేదా, ఒక్కొక్కటి చెక్ చేసుకుని డిలీట్ చేయవచ్చు. సాధారణంగా డిలీట్ చేసిన ఇమెయిల్స్ అన్నీ ట్రాష్ ఫోల్డర్ లోకి వెళ్తాయి. వాటిని మాన్యువల్ గా తొలగించకపోతే 30 రోజుల తరువాత అక్కడి నుంచి కూడా శాశ్వతంగా డిలీట్ అవుతాయి. వాటిని వెంటనే క్లియర్ చేయాలి.

## మోదీపై వ్యక్తిగత వ్యాఖ్యలను సహించేది లేదు

- బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి రాములు
- సీఎం ఫ్రస్టేషన్ తో మాట్లాడుతున్నారు




**ఇబ్రహీంపట్నం, మహా:** సీఎం రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వ్యక్తిగతంగా వ్యాఖ్యలు చేయడంపై బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి రాములు మండిపడ్డారు. ఈ సందర్భంగా పొట్టి రాములు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్ తో మాట్లాడుతున్నారని, సొంత మంత్రులు, ఎమ్మెల్యేలు తెర వెనుక రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి ఎలా తప్పించాలో అని ప్రయత్నాలు చేస్తున్నారని దానితో రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్ కి గురవుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీ కులాన్ని ప్రస్తావిస్తూ 2001లో మోదీ కులం మార్పిడి చేసుకున్నారని అనడం అవగాహన లోపం అని అన్నారు, నిజంగా మోదీ కులాన్ని బీసీలో చేర్చినది 1994లో అని అన్నారు. నాడు గుజరాత్ లో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రిగా చబిల్ దాస్ మెహతా ఉన్నారని గుర్తు చేశారు. దేశ ప్రధానిపై రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడితే భారతీయ జనతా పార్టీ నాయకులు ఎవరు కూడా సహించబోరని అన్నారు. మోదీ కులం మార్చుకుంటే 2004 నుండి 2014 వరకు ఉన్న యూపీఏ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో దిట్ట అని, తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఒకసారి హైడ్రా అని, మూసి ప్రక్షాళన అని, అల్లు అర్జున్ అరెస్ట్ అని ఇలాంటి సమస్యలను తెరపైకి తెచ్చి, తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాళ్లు చేతులకు తిమ్మిర్లా? అయితే మీకు అదే సమస్య..!




**మహా:** విటమిన్ బి12 మన శరీరంలో సాధారణంగానే వృద్ధి చెందుతుంది. ఇందులో లోపం తలెత్తినప్పుడు.. శరీర అవయవాలకు రక్త సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. దాంతో.. శరీరం క్రమంగా బలహీనపడుతుంది. కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు వస్తాయి. కొందరిలో రుచి, వాసనతోపాటు జ్ఞాపకశక్తి, ఆలోచనా శక్తి కూడా తగ్గిపోతుంది. ఇక మహిళల్లో రక్తహీనత సమస్య ఏర్పడుతుంది. విటమిన్ బి12 లోపాన్ని.. ఎలాంటి మందుల అవసరం లేకుండానే అధిగమించవచ్చు. మాంసాహారం, సీఫుడ్, గుడ్డులో విటమిన్ బి12 ఎక్కువగా లభిస్తుంది. రోజూవారి ఆహారంలో వీటిని భాగం చేసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన విటమిన్ బి12ను అందించవచ్చు. శాకాహారులైతే.. ఆకుకూరలు, పుట్టగొడుగులు తీసుకోవాలి. పాలు, పెరుగు, జున్ను, పులిసిన మజ్జిగలోనూ బి12 పుష్కలంగా ఉంటుంది. బాదం, పిస్తాలాంటి డ్రై ఫ్రూట్స్ తీసుకున్నా.. సమస్య దూరమవుతుంది. అన్నిటికీమించి.. మంచినీటిలోనూ బి12 లభిస్తుంది. తగిన మోతాదులో నీటిని తాగడం వల్ల పై సమస్యలన్నీ పరిష్కారం అవుతాయి. కొందరిలో చీటికీమాటికీ కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు వస్తుంటాయి. తల తిరగడం, తూలడం వంటి సమస్యలూ కనిపిస్తుంటాయి. దీనికి ప్రధాన కారణం.. మెదడుకు రక్త సరఫరా సక్రమంగా జరగకపోవడమే! ముఖ్యంగా విటమిన్ బి12 లోపిస్తే.. తిమ్మిర్లు అధికంగా ఇబ్బంది పెడుతుంటాయి. ఆహారంలో మార్పులు చేసుకోవడం ద్వారా.. ఈ సమస్యను అధిగమించ వచ్చని ఆహార నిపుణులు చెబుతున్నారు.

## వికారం..మంచిదే!



**మహా:** గర్భిణుల్లో వేవిళ్లు రావడం, వికారంగా అనిపించడం సహజమే! అయితే, ఇవన్నీ మంచి సంకేతాలనే అంటున్నారు వైద్యరంగ నిపుణులు. అలాగే, వాంతుల వల్ల కడుపులో బిడ్డకు ఎలాంటి కష్టం, నష్టం ఉండదనీ చెబుతున్నారు. అంతేకాదు.. వాంతులు ఎక్కువగా వస్తే, అబార్షన్ అయ్యే అవకాశం తక్కువగా ఉంటుందనీ అంటున్నారు. తాజా అధ్యయనాల్లో ఈ విషయాలు తెలిసినట్టు వెల్లడిస్తున్నారు. గర్భధారణ సమయంలో ఉత్పత్తి అయ్యే 'హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోపిన్' అనే హార్మోన్ ప్రభావం వల్లే.. వికారం, వాంతులు వస్తాయని చెబుతున్నారు. నిజానికి ఈ హార్మోన్.. గర్భాశయ పొరను మందంగా చేయడంలో సాయపడుతుంది. ఆ విధంగా, కడుపులో పెరిగే పిండానికి రక్షణనిస్తుంది.


### పండ్లతో కలిపి పాలు తీసుకుంటున్నారా? ఈ స్మూతీ కాంబినేషన్లు చాలా ప్రమాదకరమైనవని మీకు తెలుసా?




**మహా:** స్మూతీలు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అందరం భావిస్తాం. అయితే స్మూతీలలో కొన్ని పదార్థాలు కలపడం వల్ల జీర్ణ వ్యవస్థకు సమస్యగా మారతాయట. గ్యాస్, బ్లోటింగ్, చర్మ సమస్యలు వంటి ఇబ్బందులు కలగవచ్చు. పాలు లేదా పెరుగుతో పండ్లను కలపడం అనేది ముమ్మాటికీ కరెక్ట్ కాదట. అలా చేయడం వల్ల ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారొచ్చని నిపుణులు చెబుతున్నారు. అవగాహన లేకుండా స్మూతీలతో వేరే కాంబినేషన్లు ట్రై చేసి ఇబ్బందులు తెచ్చుకోకండి. కరెక్ట్ కాంబినేషన్ వాడి స్మూతీలను రెడీ చేసుకోవడం వల్ల శరీరానికి సరిపడా పోషకాలు అందుతాయి.

**స్మూతీస్ అంటే లిక్విడ్ రూపంలో ఉండే ఫ్రూట్ జ్యూస్, నీళ్లు, కొబ్బరి నీళ్లు ఏవైనా కావొచ్చు. సాధారణంగా కూరగాయలు లేదా పండ్లను గ్రైండ్ చేసే లిక్విడ్ ఫాంను స్మూతీగా చెప్తుంటారు. చాలా మంది వీటిలో యోగట్ లేదా ఐస్ క్రీమ్ కూడా కలుపుకుంటుంటారు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం, ఈ స్మూతీలలో కావాలనుకున్న ప్రతి కాంబినేషన్ ట్రై చేయకూడదట.**

# మనిషి మెదడులో ప్లాస్టిక్ కణాలు



**మహా:** ప్రపంచానికి ముప్పుగా మారిన వాటిలో ప్లాస్టిక్ ఒకటి. ఇది త్వరగా నశించదు. దీని వల్ల పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారింది. ప్లాస్టిక్ ను కనుగొన్నది మనిషే. ప్రపంచంలో ప్లాస్టిక్ అనేక రకాలుగా ఉపయోగపడుతోంది. అదే విధంగా దాని వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోంది. ఈ నేపథ్యంలో, మానవ మెదడులో ప్లాస్టిక్ కణాలు ఉన్నాయని ఒక అధ్యయనం వెల్లడించింది. కాలేయం, మూత్రపిండాల వంటి ఇతర అవయవాలతో పోలిస్తే మెదడు కణజాలంలో మైక్రోప్లాస్టిక్స్ 12 రెట్లు ఎక్కువగా ఉన్నాయని అధ్యయనం కనుగొంది. న్యూ మెక్సికో విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ అధ్యయనం, ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌లో సాధారణంగా కనిపించే పాలిథిన్ కణాలు మెదడు కణజాలంలో సాధారణంగా కనిపిస్తున్నాయని చూపిస్తుంది. డిమెన్షియా ఉన్న వ్యక్తుల మెదడు నమూనాలలో డిమెన్షియా లేని వారి కంటే పది రెట్లు ఎక్కువ ప్లాస్టిక్ ఉందని ఈ అధ్యయనం వివరిస్తుంది. **కారణం ఏమిటి?**



మెదడులోని నరాల కణాలను రక్షించే మైలిన్ పొర వంటి కొవ్వు కణజాలంలో మైక్రోప్లాస్టిక్ కణాలు చేరే అవకాశం ఎక్కువగా ఉంది. ఇతర అవయవాల కంటే మెదడు ఎక్కువ సాగతనాన్ని కలిగి ఉండటానికి ఇదే కారణం కావచ్చునని పరిశోధకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా రక్త నాళాలు, రోగనిరోధక కణ సమూహాల చుట్టూ డిమెన్షియా ఉన్న వ్యక్తులలో ప్లాస్టిక్ సాంద్రత గణనీయంగా ఎక్కువగా ఉందని అధ్యయనం కనుగొంది. ఇది మెదడు పనితీరును ప్రభావితం చేయవచ్చనే ఆందోళనను ఈ అధ్యయనం లేవనెత్తుతోంది.



**మీ జీవితంలో ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలంటే**

## ఎలాంటి టిప్స్ పాటించాలో తెలుసుకోండి!

**మహా:** సంతోషంగా ఉండటానికి ఒక ఫార్ములా లేదా వరం దొరికితే ఎంత బాగుంటుందో కదా! జీవితంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎప్పుడూ సంతోషంతోనే ఉంటాం. అయితే, అవన్నీ కలల్లోనే సాధ్యపడతాయని కొట్టిపారేయవద్దు. ఎటువంటి ఫార్ములా, వరాలు లేకున్నా సంతోషకరంగా జీవించేందుకు కొన్ని టిప్స్ పాటించండి. సంతోషకరమైన జీవితం గడుపుతున్న వారి నుండి మీరు కొన్ని విషయాలు నేర్చుకోండి. ప్రపంచవ్యాప్తంగా సంతోషంగా ఉన్న వారిలో కొన్ని విషయాలు చాలా కామన్‌గా ఉంటాయట. ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక పరిశోధనలు ఇదే విషయాన్ని నిర్ధారిస్తున్నాయి. సంతోషంగా ఉన్న వారిలో చాలా సాధారణంగా ఉండే అలవాట్లను మనం కూడా అలవరచుకుంటే, మరింత సంతోషంగా ఉండొచ్చట. అవేంటో తెలుసుకుందామా.. ప్రతిరోజూ కొంత సమయాన్ని తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో గడుపుతున్న వారు చాలా సంతోషంగానూ, సంతృప్తిగానూ ఉంటారట. అలా చేయని వారు ఒత్తిడి, ఆందోళనతో పోరాడవలసి వస్తుందని అమెరికన్ కంపెనీ అయిన గ్యాల్ప్ చేసిన పరిశోధనలో తేలింది. ప్రజలు వారాంతాల్లో ఎక్కువ సంతోషంగా ఉండటానికి కారణం కూడా అదేనట. ఎందుకంటే సెలవుల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులతో సమయం గడపడానికి ఎక్కువ అవకాశం లభిస్తుంది.



## మేడారం సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న వరంగల్ సీపీ



**వరంగల్, మహా:** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మేడారం సమ్మక్క సారలమ్మ మినీ జాతర ను తన ఇరువురు కుమారులతో సందర్శించి అమ్మవార్లకు మొక్కులను సమర్పించుకున్నారు. అనంతరం మినీ మేడారం సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్త్ ఏర్పాట్ల పై సీపీ ములుగు పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూజారులు సీపీ అమ్మవార్ల ప్రసాదమైన బంగారాన్ని అందజేశారు.

## వాహనాలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే





**వరంగల్, మహా:** గ్రేటర్ వరంగల్ మహా నగరపాలక సంస్థకు సంబంధించిన వాహనాలకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ లోని బాల సముద్రంలో గల వాహన షెడ్ ను శనివారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మరమ్మతులకు గురైన వాహనాల వివరాల తో పాటు షో రూమ్ లకు తరలించి మరమ్మతులకు చేపట్టపడుతున్న భారీ వాహనాల వివరాలను, ఎప్పుడు మరమ్మత్తులకు పంపించారో తేదితో సహా తెలియజేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వెహికల్ షెడ్డులో నిరుపయోగంగా పడి ఉన్న వాహనాల జాబితా ను అందజేయాలని వాటిని వినియోగించకుండా ఉండడానికి గల కారణాలు తెలియజేయాలని చెత్త తరలింపునకు ఉపయోగించే వాహనాలలో ప్రస్తుతం వినియోగంలో ఉన్న వాహనాలు మరమ్మత్తులకు గురైన వాహనాల సమాచారాన్ని అందజేయడం తో పాటు వెహికల్ షెడ్డు ఆవరణలో ఉన్న మొత్తం వాహనాలు వెహికల్ నెంబర్ లతో సమగ్ర సమాచారం తో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ మహేందర్, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్, ఏ ఈ ఫణి, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, స్మార్ట్ సిటీ ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మహా:** సంబంధిత అధికారు లందరు సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని అలాగే పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5107 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 4130 మంది ప్రైవేటు విద్యార్థులున్నారని పేర్కొన్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని, 550 ఇన్విజిలేటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. 17 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్‌రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్సు షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వో కు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు, పారిశుధ్యం కల్పించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎన్పీడీసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, టిజి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, పోలీస్ సిఐ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్, మహా:** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరంగల్ జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో ముందస్తు కేసీఆర్ జన్మదిన వేడుకలు

### వృక్షర్చన పోస్టర్ ఆవిష్కరించి మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, మహా:** తెలంగాణ రాష్ట్రంలోనే బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వేడుకలు గాని అధినేత కెసిఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సంబరాలు చేయాలంటే వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కే సాధ్యమని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఆయన భారీ ఎత్తున నిర్వహించిన వేడుకలే చెబుతాయి. అలాగే ఈ నెల 17 న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా రాష్ట్రం, దేశంతో పాటు సమస్త భూగోళాన్ని నివాసయోగంగా మార్చాలనే సంకల్పంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ పేరుతో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్న ఈ మహోత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రం లోని ప్రతి నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త పాల్గొని మూడు మొక్కలు నాటలానే ఈ కార్యక్రమం యొక్క పోస్టర్ ను శనివారం ఉర్సు నాగమయ్య దేవస్థానం లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆవిష్కరించారు. అనంతరం మొక్కలను నాటి సెల్ఫీ తీసి కార్యకర్తలకు కార్యక్రమం గురించి వివరించారు. అనంతరం నరేందర్ మాట్లాడుతూ ఈ నెల 17 న కేసీఆర్ జన్మదిన సందర్భంగా జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపునిచ్చిన మహా వృక్షార్చన కార్యక్రమం లో భాగంగా వరంగల్ తూర్పు లోని ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆ రోజు మూడు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, మొక్కలను నాటి వాటిని మహా వృక్షాలుగా చేసి ఈ రాష్ట్రాన్ని పచ్చని తెలంగాణగా మార్చాలని, అదేవిధంగా కేసీఆర్ జన్మదిన సందర్భంగా ప్రతి కార్యకర్త ఈ వృక్షర్చన.. కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నరేందర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, మాజీ కుడా డైరెక్టర్ మోడం ప్రవీణ్ డివిజన్ అధ్యక్షులు,మహిళా నాయకురాలు, యూత్ నాయకులు,ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు

### అందజేసిన వరంగల్ పోలీస్ కమిషనర్



**హనుమకొండ, మహా:** పోలీస్ శాఖలో ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం అందజేశారు.

**వివరాల్లోకి వెళితే..**

నర్సంపేట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జనార్దన్ గత సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదిన అనారోగ్యం తో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7లక్షల 89 వేల ల రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి లీలకు అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను కూడా అందజేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి,పరిపాలన విభాగం ఏవో రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ రమాదేవి, సహాయ సిబ్బంది శ్రవణ్, పాల్గోన్నారు.



## పోచమ్మ గుడిని తొలగిస్తే ఊరుకునేది లేదు

- అధికారులకు సూచించిన ఆలయ కమిటీ
- కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

**ములుగు, మహా :** ములుగులోని బస్టాండ్ పక్కను ఉన్న పోచమ్మ గుడిని అబివృద్ధి పేరిట కూల్చవేయొద్దని, తొలగిస్తే ఊరుకునేదిలేదని ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ వాసులు అధికారులకు తేల్చి చెప్పారు. బస్టాండ్ విస్తరణలో భాగంగా బస్టాండ్ ను ఆనుకొని ఉన్న పోచమ్మ గుడిని తొలగించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోందని తెలిసిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 50ఏళ్లుగా గ్రామదేవతగా కొలుచుకుంటున్న పోచమ్మ తల్లి గుడి ములుగు జిల్లా కేంద్రంలోని ప్రజలకు ఆశీర్వాదాలు ఇస్తూ ప్రజల క్షేమంగా ఉండేలా దీవిస్తోందని, అలాంటి గుడిని తొలగింస్తామనడం సరికాదన్నారు. పోచమ్మ తల్లి ఊరికి రక్షకురాలిగా ఉంటోందని, ప్రతీ ఏటా వందలాదిగా బోనాలతో తరలివచ్చి తల్లికి సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ములుగు గ్రామం పుట్టిన నాటి నుంచి పోచమ్మ తల్లి ఈ గుడిలో కొలువై భక్తులకు దీవెనలు అందిస్తోందన్నారు. ములుగు ప్రజల సంస్కృతీ, సాంప్రదాయాలను విశ్వసించాల్సిన ఆఫీసర్లు అందుకు విభిన్నంగా గుడిని తొలగిస్తామంటే ఊరుకునేదిలేదని స్పష్టం చేశారు. అన్యమతస్తుల ఆలయాలను ముట్టుకోని అధికారులు హిందువుల మనోభావాలకు విరుద్ధంగా వ్యవహరించడమేంటని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రి సీతక్క సైతం గుడిని తొలగించకుండా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులు పోచమ్మ గుడిని తొలగించే ఆలోచన మార్చుకోకపోతే తీవ్రస్థాయిలో ఆందోళనకు సిద్ధమవుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఏరువ పూర్ణచందర్, నేరళ్ల శంకర్, రేసోజు శ్రీధర్, డోలి రమేష్, కూన సుదర్శన్, గాదం కుమార్, యాసం రవి కుమార్, ఎల్కతుర్తి రాజన్న, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## గట్టమ్మ సమీపంలో డీసీఎం వ్యాన్, లారీ ఢీ



### ఇరువురికి గాయాలు

ములుగు, మహా : ములుగు సమీపంలోని గట్టమ్మతల్లి ఆలయం వద్ద పత్తిలోడుతో వెళ్తున్న డీసీఎం వ్యాన్ అదుపు తప్పి లారీని ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం ఉదయం భద్రాచలం నుంచి పత్తిలోడుతో వరంగల్ వైపుకు వెళ్తున్న డీసీఎం వ్యాన్ గట్టమ్మ సమీపంలోకి రాగానే అదుపు తప్పి హన్మకొండ నుంచి ములుగు వైపుకు వస్తున్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108లో ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. డీసీఎం, లారీ ఢీకొట్టుకోవడంతో జాతీయ రహదారిపై కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ములుగు పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.

## విద్యార్థుల సమస్యలు వాటి పరిష్కారం

- తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద
- విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలెక్టర్ చిట్ చాట్



**వరంగల్, మహా:** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అభిప్రాయపడ్డారు. శనివారం వరంగల్ జిల్లా పరిధి దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రుల తో నిర్వహించిన పేరెంట్స్ సమావేశం లో కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులు వారి తల్లిదండ్రులలో కలెక్టర్ చిట్ చాట్ నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో శనివారం విద్యార్థి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల పటిష్టతకు విద్యార్థి వికాసానికి సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్థాయని, ఇలాంటి సమావేశాలు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారధిని నిలుస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల చదువు ప్రవర్తన క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చునని అన్నారు. పిల్లల విద్యా విధాన తీరు పై వారం లో ఒకసారి అయినా సమీక్షించాలని, పిల్లల విద్య సంబంధిత అంశాలపై ఆయా సబ్జెక్టులు బోధించే టీచర్లతో చర్చించాలని కలెక్టర్ అన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు రానున్న పరీక్ష ల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణను అవలంబిస్తే విద్య తానంతట అదే వస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన ఎంత అవసరమో తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అంతే అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు వారి నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకునే క్రమం లో బాగుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితులు మనోధైర్యమే మందు



( మొదటి పేజీ తరువాయి )

అందుకోసం బసవతారకం ఆసుపత్రి సిబ్బంది ఒకరోజు జీతం ఇవ్వడం అభినందనీయం అన్నారు. 12 పడకలతో ప్రారంభమైన ప్రయాణం, ఈ స్థాయికి చేరడంలో వైద్యుల కృషి మరువలేనిదని అన్నారు. విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని తుళ్లూరులో మరో 8 నెలల్లో ఆస్పత్రిని ప్రారంభిస్తామని బాలకృష్ణ తెలిపారు. అనంతరం క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నపిల్లలకు గిఫ్టులు ఇచ్చి కాసేపు వారితో సరదాగా ముచ్చటించారు.

## ముగిసిన మినీ మేడారం జాతర

### మేడారంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులు




**తాడ్వాయి, మహా :** ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మినీ జాతర శనివారంతో ముగిసింది. ఈనెల 12న ప్రారంభమైన జాతరలో కన్నెపల్లి, మేడారంలో సమ్మక్క, సారలమ్మ ఆలయాల్లో శుద్ధి పూజలు నిర్వహించారు. ప్రతీ రెండేళ్లకోసారి జరిగే మహాజాతర అనంతరం మినీ జాతర జరుపడం ఆనవాయితీగా వస్తోంది. వనదేవతల పూజారులు, వడ్డెలు శనివారంతో దేవతల మందిరాల్లో అంతర్గత పూజలు నిర్వహించడంతో మినీ జాతర ముగిసింది. నాలుగు రోజులు సందడిగా జరిగిన మేడారం, బయ్యక్కపేట్, ఐలాపూర్ జాతరకు సుమారు 10లక్షల వరకు భక్తులు తరలివచ్చారని అధికారులు వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి సీతక్క ఆదేశాలతో కలెక్టర్ దివాకర టీఎస్ సౌకర్యాలు కల్పించారు. ఎస్పీ శబరీష్ ఆధ్వర్యంలో భద్రతా చర్యలు చేపట్టారు. జాతర నిర్వహణలో అధికారుల పాత్ర గొప్పదని దేవదాయ శాఖ ఈవో రాజేంద్ర తెలిపారు. శనివారం రోజున భక్తులు అధిక సంఖ్యలో వనదేవతలను దర్శించుకున్నారు. ముందుగా జంపన్న వాగులో జల్లుల స్నానాలు చేసి గద్దెల వద్దకు శివసత్తుల పూనకాలతో భక్తులు డోలు వాయిద్యాలు నడుమ గద్దెలకు చేరుకొని పసుపు, కుంకుమ, చీర, సారే, ఎత్తు బంగారం (బెల్లం) ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

**బయ్యక్క పేటలో వనం చేరిన తల్లి**

సమ్మక్క పుట్టుపూర్వంగా కొలుచుకుంటున్న తాడ్వాయి మండలం బయ్యక్కపేటలో సమ్మక్క తలపతులు, వడ్డెలు సమ్మక్క గద్దె నుంచి డోలు వాయిద్యాల నడుమ సమ్మక్క తల్లిని వన ప్రవేశం గావించారు. చందవంశీయులు రఘుపతిరావు, గోపాలరావు, పరమయ్య, కళ్యాణ్ కుమార్, కృష్ణమూర్తి, స్వామి, తలపోతుల స్థానంలో వడ్డెలు సిద్ధబోయిన చలమయ్య కృష్ణారావు, సమ్మయ్య దేవతను వనం చేర్చారు. కాగా, జాతరలు జరిగిన ప్రాంతాల్లో అధికారులు పారిశుధ్య పనులను ముమ్మరం చేశారు

## డిసిసిబి చైర్మన్ల పదవి కాలం పొడగింపు

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం..కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ వైస్ చైర్మన్



**ఇబ్రహీంపట్నం, మహా:** డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవి కాలం శుక్రవారం ముగియడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా టిజిసిఏబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, డిసిసిబి చైర్మన్ల పదవీకాలం పొడగించడంతో ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి, తాండూర్ శాసన సభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, డోర్నకల్ శాసనసభ్యులు రామచంద్ర నాయక్ లను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మా పదవి కాలం పొడిగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రైతులకు సేవ చేసే అవకాశం ఇంకో 6 నెలలు మాకు రావడం ఆనందంగా ఉందని, ప్రభుత్వం మాపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు రైతుల పక్షాన ఉంటూ వాళ్ళకు సాయి సహకారాలు అందించి రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిసిసిబి చైర్మన్లు రమేష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బోజా రెడ్డి, వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## ఘనంగా ఉర్సు ఉత్సవాలు

**హనుమకొండ, మహా:** ధర్మసాగర్ మండలం రాయగూడెం గ్రామంలోని దర్గా హజ్రత్ ఖాదర్ షా బాపు సైలనీ హార్మనీ ఉర్సు ఉత్సవాలకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యతకు ప్రతీకలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు కులమతాలకు అతీతంగా దర్గాల వద్ద ప్రార్థనలు జరుపుకుని తమ కోరికలను నెరవేర్చుకుంటారని తెలిపారు. దర్గా అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని దర్గా నిర్వాహకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి

### ప్రత్యేక పూజలు చేసిన బాల బ్రహ్మచారి కిషన్ మహరాజ్



**ములుగు, మహా :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకలు ములుగు మండలం దేవగిరిపట్నం ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు భూక్య జంపన్న ప్రత్యేక ఆహ్వానితు లుగా హాజరై పూజలు చేశారు. బంజారాల సంస్కృతీ, సాంప్రదాయాలు ప్రత్యేకమైనవని, సంత్ సేవాలాల్ తమ సంస్కృతిని విస్తరించేందుకు, ప్రజలను బయటి సమాజం నుంచి రక్షించేందుకు జీవిత పోరాటం సాగించారన్నారు. మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటం చేసి బంజారాలను సన్మార్గంవైపు మళ్లించి చరిత్రను, సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన అవసరం నేటి సమాజం అవసరముందన్నారు. ఈ కార్యక్రమం లో బంజారా కుల పెద్దలు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

ANN తెలుగు

మహా పత్రిక 07

ఆదివారం, హైదరాబాద్ | 16-02-2025 | వ్యాపార వార్తలు | BUSINESS NEWS | WWW.MAHAADAILY.COM

## ఏబీఎస్‌తో పల్సర్ ఎన్ఎస్125

### ప్రారంభ ధర రూ.1.06 లక్షలు

**పూణె, ఫిబ్రవరి 14 :** ప్రపంచంలో అత్యంత విలువైన ద్విచక్ర వాహన సంస్థల్లో ఒకటైన బజాజ్ ఆటో.. దేశీయ మార్కెట్లోకి మరో పల్సర్ మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. యాంటి బ్రేకింగ్ సిస్టమ్(ఏబీఎస్)తో తయారైన పల్సర్ ఎన్ఎస్125 బైకు ధర రూ.1, 06, 739గా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. పాత మాడల్‌తో పోలిస్తే ఈ నయా బైకును ఆధునీకరించినట్లు, ముఖ్యం గా ఎల్ఈడీ హెడ్‌ల్యాంప్, డిజిటల్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, యూఎస్‌బీ చార్జర్ వంటి టెక్నాలజీతో తయారు చేసింది. 125 సీసీ సెగ్మెంట్‌లో అత్యంత శక్తివంతమైన ఈ బైకు 12 పీఎస్‌ల శక్తినివ్వనున్నది.




## భెల్‌కు సింగరేణి భారీ ఆర్డర్

### 6,700 కోట్ల ఆర్డర్ పొందిన సంస్థ

**హైదరాబాద్ :** ప్రభుత్వానికి చెందిన విద్యుత్ పరికరాల సంస్థ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(భెల్) మరో భారీ ఆర్డర్‌ను చేజిక్కించుకున్నది. రాష్ట్రంలో సింగరేణి కాలరీస్ కంపెనీ నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ యూనిట్‌కు సంబంధించిన రూ.6,700 కోట్ల విలువైన ఆర్డర్ భెల్ దక్కించుకున్నది. ఇందుకు సంబంధించి ఇరు సంస్థల మధ్య అధికారిక ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో భాగంగా ఈ ప్రాజెక్టునకు సంబంధించి డిజైనింగ్, ఇంజినీరింగ్, తయారీ, సరఫరా, కమిషనింగ్‌తోపాటు సివిల్ వర్క్ చేయాల్సి ఉంటుందని భెల్ ఒక ప్రకటనలో పేర్కొంది. మంచిర్యాల జిల్లాలో సింగరేణి సంస్థ నిర్మించతలపెట్టిన 800 మెగావాట్ల ఆదిలాబాద్ సూపర్‌క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్టును ఈపీసీ(ఇంజినీరింగ్, ప్రాక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్) పద్ధతిన నిర్మించాల్సివుంటుందని భెల్ పేర్కొంది. ఇప్పటికే సింగరేణికి చెందిన 1,200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులను భెల్ నిర్వహించింది.

## లాభాల్లోకి బీఎస్ఎన్ఎల్

**న్యూఢిల్లీ :** ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఎట్టకేలకు లాభాల్లోకి వచ్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.262 కోట్ల లాభాన్ని ఆర్జించింది. 17 ఏండ్ల తర్వాత తొలిసారిగా సంస్థ లాభాలను ఆర్జించడం విశేషమని కేంద్ర మంత్రి జ్యోతిరాధిత్యా సింధియా తెలిపారు. వ్యాపారాన్ని మరింత విస్తరించడంతోపాటు చందాదారులను పెంచుకోవడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. జూన్ త్రైమాసికంలో 8.4 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లు ఉండగా, అదే డిసెంబర్ చివరినాటికి ఈ సంఖ్య 9 కోట్లకు పెరిగినట్లు వెల్లడించారు. మొబిలిటీ సేవలు అందించడంతో వచ్చిన ఆదాయంలో 15 శాతం వృద్ధి నమోదుకాగా, అలాగే ఫైబర్‌టూదిహోమ్(ఎఫ్‌టీటీహెచ్) ఆదాయంలో 18 శాతం పెరుగుదల కనిపించింది. మరోవైపు, ఆర్థిక చెల్లింపులు, నిర్వహణ ఖర్చులు రూ.1,800 కోట్లకు తగ్గించుకోగలిగింది. 4జీ సర్వీసులను విస్తరించడానికి దేశవ్యాప్తంగా లక్ష టవర్లను ఏర్పాటు చేయడంలో భాగంగా ఇప్పటి వరకు 75 వేల టవర్లను ఇన్‌స్టాల్ చేసినట్లు, వీటిలో 60 వేల టవర్లు అందుబాటులోకి వచ్చాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది జూన్ నాటికి లక్ష టవర్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నదన్నారు.

## ఘర్ వాపసీ..

### ఇంటిదారి పట్టిన విదేశీ సంస్థాగత మదుపరులు

**తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు.. దేశీయ స్టాక్ మార్కెట్లలో దశాబ్దం కనిష్ఠానికి చేరిక**

గత నెల రూ.78,000 కోట్లు ఉపసంహరణ.. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా లక్ష కోట్లపైనే వెనక్కి



**ముంబై :** విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) ఇంటిదారి పట్టారు. భారతీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వీలైనంత ఎక్కువగా వెనక్కి తీసేసుకుంటున్నారు. దేశీయంగా పెట్టుబడులు పెడుతున్న ఎఫ్ఐఐల్లో సుమారు 35 శాతం అమెరికాకు చెందినవారే. అగ్రరాజ్యాధినేత ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వీరి పెట్టుబడుల ఉపసంహరణలు ఇటీవలికాలంలో పెరిగాయి. జనవరిలో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.78,000 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకోవడం గమనార్హం. గత నెల 23 రోజులు ట్రేడింగ్ జరిగితే 22 రోజులు ఎఫ్ఐఐలు అమ్మకాలకే పెద్దపీట వేశారు. ఫిబ్రవరిలోనూ ఇదే జరుగుతుండగా.. ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా తరలిపోయిన విదేశీ పెట్టుబడుల విలువ లక్ష కోట్ల రూపాయలపైనే ఉన్నట్టు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) ద్వారా అందుతున్న సమాచారం. ఈ నెలలో 10 రోజులపాటు ట్రేడింగ్ జరిగితే, 9 రోజులు పెట్టుబడుల ఉపసంహరణలే. ఈ క్రమంలోనే ఈ నెలలో ఇప్పటిదాకా రూ.27,856.34 కోట్లు వెనక్కిపోయినట్టైంది.

### మోదీ హయాంలో..

ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో విదేశీ పెట్టుబడిదారులు యూటర్న్ తీసుకోవడం ఇప్పుడు అత్యంత గమనించదగ్గ అంశంగా నిలుస్తున్నది. గడిచిన పదేండ్లలో భారతీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్ఐఐ పెట్టుబడుల వాటా 4 శాతానికిపైగా క్షీణించింది. 2015 జనవరిలో 20.2 శాతంగా ఉంటే.. ఈ ఏడాది జనవరిలో 16 శాతంగా ఉన్నది. ఇది 12 ఏండ్ల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. ఇక గత ఏడాది అక్టోబర్ నుంచి ఎఫ్ఐఐలు తీవ్ర అమ్మకాల ఒత్తిడిలోనే ఉంటున్నారు. అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నారు. నిరుడు డిసెంబర్‌తో పోల్చితే గత నెల జనవరిలో ఎఫ్ఐఐ ఈక్విటీ అసెట్స్ అండర్ కస్టడీ (ఏయూసీ) కూడా రూ.67.7 లక్షల కోట్లకు పడిపోయాయి. డిసెంబర్ ఆఖర్లో రూ.71.1 లక్షల కోట్లుగా ఉన్నాయి. దీంతో నెల రోజుల్లో రూ.3.4 లక్షల కోట్లు హరించుకుపోయినట్టు తేలింది.

### బ్యాంకింగ్, ఐటీకి దూరం

బ్యాంకింగ్, ఐటీ రంగాల షేర్లకు ఎఫ్ఐఐలు దూరంగా ఉంటున్నారు. ఒక్క జనవరిలోనే 2.8 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులను బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) సూచీ నుంచి ఎఫ్ఐఐలు వెనక్కి తీసుకున్నారు. ఐటీ రంగం నుంచి కూడా747 మిలియన్ డాలర్ల పెట్టుబడులు తరలిపోయాయి. ఇక చమురు-గ్యాస్, ఆటో రంగాల షేర్లపై పెట్టిన పెట్టుబడులూ తగ్గిపోతున్నాయి. ఆటో నుంచి 672 మిలియన్ డాలర్లు వెళ్లిపోయాయి. కాగా, అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ సర్కారు ఖాయమైన దగ్గర్నుంచే ఎఫ్ఐఐలు.. భారతీయ మార్కెట్లకు మరింత దూరంగా కదులుతున్నారు. డాలర్ విలువ పెరిగి రూపాయి బలహీనపడటం, స్టాక్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకోవడం, బంగారం ఆకర్షణీయంగా మారడం, పరస్పర సుంకాలతో వాణిజ్య యుద్ధం భయాలు వెంటాడటం వంటివి ఎఫ్ఐఐలను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నట్టు మార్కెట్ నిపుణులు చెప్తున్నారు.



# దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL



## నా బిడ్డకు తండ్రి ఎలాన్ మస్క్.. రచయిత్రి సంచలన పోస్ట్



టెక్ దిగ్గజం, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ (Elon Musk) ప్రపంచానికి పరిచయం అక్కర్లేని పేరు. ఏదో ఒక విశేషం, వివాదంతో నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ముఖ్యంగా ఈ కుబేరుడి వ్యక్తిగత జీవితం గురించి ఏదో ఒక వార్త హెడ్‌లైన్స్‌లో నిలుస్తుంటుంది. అలాంటిదే తాజాగా మరో వార్త ఇప్పుడు వైరల్ అవుతోంది. మస్క్ గురించి 31 ఏళ్ల రచయిత్రి యాష్లే సెయింట్ క్లెయిర్ (Ashley St. Clair) ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టింది. ఐదు నెలల క్రితం మస్క్ బిడ్డకు తాను జన్మనిచ్చినట్లు వెల్లడించింది. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా సంచలన ప్రకటన చేసింది. 'ఐదు నెలల క్రితం నేను ఓ బిడ్డకు జన్మనిచ్చాను. ఆ బిడ్డకు ఎలాన్ మస్క్ తండ్రి. బిడ్డ గోప్యత, భద్రతను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి వరకూ నేను ఈ విషయాన్ని బయటపెట్టలేదు. కానీ కొన్ని మీడియా సంస్థలు మాత్రం ఆ విషయాన్ని బయటపెట్టాలని ప్రయత్నిస్తున్నాయి. అందుకే నేనే వెల్లడించాలనుకున్నా. మా బిడ్డ సురక్షిత వాతావరణంలో జీవించాలని నేను కోరుకుంటున్నాను. మా గోప్యతకు ఎవరూ భంగం కలిగించొద్దని విజ్ఞప్తి చేస్తున్నా' అని తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. కాగా, ఎలాన్ మస్క్‌కు ఇప్పటికే 12 మంది పిల్లలు ఉన్న విషయం తెలిసిందే. మొదటి భార్య జస్టిన్ మస్క్‌కు పుట్టిన తొలి బేబీ.. జన్మించిన 10 వారాల్లోనే మృతిచెందింది. 2008లో ఇదే జంట ఐవీఎఫ్ ద్వారా అయిదుగురు పిల్లలకు జన్మనిచ్చారు. గ్రిఫిన్, వివియన్ కవలలు పుట్టారు. ఆ తర్వాత సాక్సన్, డామియన్, కాయి పుట్టారు. అయితే, కొద్ది రోజులకే ఈ జంట విడిపోయింది. ఇక జస్టిన్‌తో విడాకుల అనంతరం బ్రిటీష్ నటి తలూలాను పెళ్లి చేసుకున్నాడు. ఆమెకు కూడా విడాకులు ఇచ్చారు. అయితే వీరికి సంతానం లేదు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో మ్యూజిక్ స్టార్ గ్రైమ్స్‌తో మస్క్ ముగ్గురు పిల్లలు కన్నారు. ఇక 2021లో శివోన్ జిల్లిస్ అనే మహిళతో రహస్యంగా రిలేషన్ కొనసాగించారు మస్క్. మస్క్‌కు చెందిన బ్రెయిన్ టెక్నాలజీ స్టార్టప్ న్యూరాలింక్‌లో శివోన్ జిల్లిస్ పనిచేస్తున్నది. ఆమెకు మొదట ట్విన్స్ పుట్టారు. ఆ తర్వాత మూడో చిన్నారికి కూడా జన్మనిచ్చినట్లు మస్క్ ప్రకటించారు.


## ట్రంప్ దెబ్బకు దిగొచ్చిన హమాస్

### బందీలను విడుదల చేసిన మిలిటెంట్ సంస్థ



గాజా కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా మరో ముగ్గురు బందీలను హమాస్ ఇవాళ విడుదల చేసింది. తమ చెరలో ఉన్న ముగ్గురు బందీలు యైర్ హార్న్, సాగుయ్ డెకెల్ చెన్, అలెగ్జాండర్‌లను రెడ్‌క్రాస్‌కు అప్పగించింది. వీరిని విడుదల చేసినందుకు గానూ ఇజ్రాయెల్ సైతం 369 మంది పాలస్తీనియన్లను విడిచిపెట్టింది. కాగా గాజాలో దాదాపు 15 నెలల పాటు యుద్ధం కొనసాగిన అనంతరం జనవరి 19 నుంచి హమాస్ - ఇజ్రాయెల్ మధ్య యుద్ధ విరమణ ఒప్పందం అమలులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ ఒప్పందం ప్రకారం.. హమాస్ ప్రతి శనివారం తన వద్ద బందీలుగా ఉన్న వారిని విడుదల చేస్తూ వస్తోంది. ఈ క్రమంలో గత శనివారం కూడా బందీల విడుదల ఉంటుందని అంతా ఆశించారు. బందీల కుటుంబసభ్యులు కూడా వారి కోసం ఎదురుచూశారు. అయితే హమాస్ బందీలను విడుదల చేయలేదు. పైగా కాల్పుల విరమణను ఇజ్రాయెల్ ఉల్లంఘిస్తోందని ఆరోపిస్తూ.. బందీల విడుదలను ఆలస్యం చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో రంగంలోకి దిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. హమాస్‌కు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇజ్రాయెలీ బందీలను వచ్చే శనివారం మధ్యాహ్నం 12 గంటలలోగా విడిచిపెట్టాలని ఈనెల 11న హెచ్చరించారు. లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, యుద్ధ విరమణ ఒప్పందాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ట్రంప్ హెచ్చరికలతో దిగొచ్చిన హమాస్ బందీల విడుదలకు అంగీకరించింది.

## లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా మహారాష్ట్ర సర్కార్ అడుగులు



మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 'లవ్ జిహాద్' కేసులకు వ్యతిరేకంగా ఓ చట్టాన్ని తీసుకురాబోతోంది. ఇందుకోసం ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DGP) సంజయ్ వర్మ నేతృత్వంలోని ప్యానెల్‌లో మహిళా శిశు సంక్షేమం, మైనారిటీ వ్యవహారాలు, న్యాయవ్యవస్థ, సామాజిక న్యాయం, హోమ్ వంటి కీలక శాఖలకు చెందిన సీనియర్ అధికారులు ఉన్నారు. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితుల్ని, ఇప్పటికే ఉన్న చట్టాలను అధ్యయనం చేసి 'లవ్ జిహాద్', మోసం, బలవంతపు మతమార్పిడిపై చర్యలను సూచించే ఓ ప్రత్యేక చట్టాన్ని రూపొందిస్తుంది. ఈ కమిటీ 'లవ్ జిహాద్' సంఘటనలకు సంబంధించిన చట్టపరమైన, సాంకేతిక అంశాలను పరిశీలించి సమగ్ర నివేదికను సిద్ధం చేస్తుంది. ఆ తరువాత తదుపరి చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. కాగా, ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాలు 'లవ్ జిహాద్'కు వ్యతిరేకంగా చట్టాలు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఉత్తర ప్రదేశ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు లవ్ జిహాద్ నిరోధక చట్టాలను అమలు చేస్తున్నాయి.

## కర్ణాటక ప్రభుత్వ ఆసుపత్రిలో పవర్ కట్

### సెల్‌ఫోన్ లైట్ వెలుగులో వ్యక్తికి కుట్లు



**బెంగళూరు:** కర్ణాటకలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పలుమార్లు కరెంట్ పోయింది. దీంతో డాక్టర్లు సెల్‌ఫోన్స్ లైట్ల వెలుగులో రోగులకు చికిత్స అందించారు. ఎమర్జెన్సీ వార్డుకు తరలించిన వ్యక్తికి చీకటిలోనే కుట్లు వేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఫిబ్రవరి 13న బళ్లారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయపడ్డాడు. ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి అతడ్ని తరలించారు. కాగా, గాయపడిన ఆ వ్యక్తికి ఎమర్జెన్సీ వార్డులో డాక్టర్లు, సిబ్బంది కుట్లు వేస్తుండగా కరెంట్ పోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, పవర్ బ్యాకప్ లేకపోవడంతో ఆ వార్డు చీకటిమయమైంది. వైద్యులు రోగులకు చికిత్స కోసం మొబైల్ టార్చిలైట్‌పై ఆధారపడ్డారు. సుమారు 15 నిమిషాలపాటు అక్కడ అంధకారం కొనసాగింది. మరోవైపు ఫిబ్రవరి 13న సాయంత్రం విద్యుత్ సరఫరాకు పలుమార్లు అంతరాయం కలిగిందని మెడికల్ సూపరింటెండెంట్ శివ నాయక్ తెలిపారు. ఆటోమేటిక్ పవర్ రిస్టోర్ సిస్టమ్ సరిగ్గా పనిచేయలేదని చెప్పారు. దీనిని రిపేర్ చేయడానికి 5 నిమిషాలు పట్టిందని అన్నారు. ఆ సమయంలో తీసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యిందని వివరించారు. అయితే ఈ వీడియో వైరల్ కావడంతో కర్ణాటకలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తాయి.

## అమెరికాలో 10 వేల మంది కార్మికులను తొలగించిన ట్రంప్ సర్కార్



**వాషింగ్టన్:** అమెరికాలో ఉద్యోగాల కోత మొదలైంది. ప్రభుత్వ ఖర్చులను తగ్గించుకోవంలో భాగంగా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన సలహాదారు, డోజ్ చీఫ్ ఎలాన్ మస్క్ నిర్ధాక్షిణ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే 75 వేల మందికి స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేయాలని ఆదేశాలు జారీచేసిన ట్రంప్ సర్కార్.. తాజాగా వివిధ ఏజెన్సీలలో పనిచేస్తున్న 9500 మందికిపైగా కార్మికులపై వేటు వేసింది. తొలగింపునకు గురైనవారిలో ఫెడరల్ భూముల వ్యవహారాలు చూసే కార్మికులు, మిలిటరీ ప్రముఖుల కేర్‌లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. అదేవిధంగా ఇంటీరియర్ డిపార్ట్‌మెంట్లు, ఎనర్జీ, వెటరన్స్ అఫైర్స్, వ్యవసాయం, హెల్త్ అండ్ హ్యూమన్ సర్వీసెస్ ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తున్నది. కాగా, ఫెడరల్ ఏజెన్సీలన్నింటినీ అమెరికా వదిలించుకోవాల్సి సమయం వచ్చేసిందని ఇప్పటికే ఎలాన్ మస్క్ ప్రకటించారు. ప్రభుత్వ పనితీరును సమూలంగా పునర్‌వ్యవస్థీకరించడంలో భాగంగా ఈ చర్య తప్పదని స్పష్టం చేశారు. వృథా ఖర్చుల తగ్గింపు, సామర్థ్య పెంపు కోసం ఏజెన్సీల సామూహిత మూసివేతలు తప్పవన్నారు. ఇందులో భాగంగా ఫెడరల్ వర్క్ ఫోర్స్‌లో పరిమాణాన్ని తగ్గించేందుకు, ప్రొబేషనరీ (ఏడాది కంటే తక్కువ అనుభవం ఉన్న) ఉద్యోగులను తొలగించాలని మస్క్ ఆదేశాలు జారీచేశారు. అన్ని విభాగాల్లో ప్రొబేషనరీ ఉద్యోగులను తొలగించాలని ఏజెన్సీలకు స్పష్టం చేశారు. అయితే ఉద్యోగాల కోతలు విధించే వాటిలో లా ఎన్‌ఫోర్స్‌మెంట్, నేషనల్ సెక్యూరిటీ , ఇమ్మిగ్రేషన్ విభాగాలకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో మినహాయింపు ఇచ్చారు. పోస్టల్ సేవలు మినహాయించి అమెరికాలో దాదాపు 23 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. వీరంతా వివిధ ఏజెన్సీలలో పనిచేస్తున్నారు. ఫెడరల్ శ్రామిక శక్తిలో భద్రతా సంబంధిత ఏజెన్సీలు ఎక్కువ భాగాన్ని కలిగి ఉన్నాయి. కానీ అమెరికా వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు మాజీ సైనికుల ఆరోగ్య సంరక్షణను, వ్యవసాయాన్ని పర్యవేక్షించడం, ప్రభుత్వ బిల్లులు చెల్లించడం వంటి ఇతర ఉద్యోగాలలో పనిచేస్తున్నారు.

## రూ.100 కోట్ల దిశగా నాగ చైతన్య తండేల్



నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన తండేల్ సినిమా బాక్సాఫీస్ దుమ్మురేపుతుంది. ఇప్పటికే 70 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టిన ఈ చిత్రం ఈ వీకెండ్‌లో రూ.100 కోట్ల దిశగా దూసుకెళుతుంది. తాజాగా ఈ చిత్రం రూ.95 కోట్ల మార్క్‌ను దాటినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ లెక్కన చూస్తుంటే శనివారం, ఆదివారం కలిసి వస్తుండటంతో ఈ కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్, బన్నీ వాసు నిర్మించారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. శ్రీకాకుళం జిల్లా మత్స్యలేశ్యం గ్రామానికి చెందిన జంట రాజు, సత్య. ఇద్దరూ మత్యకారుల కుటుంబాలకు చెందినవారే. చిన్నప్పట్నుంచీ కలిసి పెరిగారు. కలిసి బతకాలనుకున్నారు. సత్యకు రాజు అంటే ప్రాణం. రాజుకు సత్యే లోకం. రాజు చేపల వేటకు వెళ్లి నెలల తరబడి రాకపోయినా... అతని జ్ఞాపకాలతో బతికేస్తుంది సత్య. తనవారికోసం నిలబడే తెగువ, ధైర్యం, మంచితనం.. ఇవన్నీ రాజును తమ జాతికి తండేల్‌గా నిలబెట్టాయ్. అయితే.. చాపలవేటకు వెళ్లి సముద్రంలో ప్రాణాలు కోల్పోతున్న తనవాళ్లను చూస్తూ సత్య మనసులో కలవరం మొదలైంది. ఎలాగైనా రాజుతో చేపలవేట మాన్పించాలని ప్రయత్నించింది. కానీ.. రాజు మాత్రం సత్య మాట వినలేదు. బాధ్యతకోసం కట్టుబడి, తనను నమ్మకున్నవారి కోసం వేటకు వెళ్లాడు. సత్య మనసు గాయపడింది. తన మాటను పెడచెవిన పెట్టిన రాజును మనసులోంచి చెరిపేయాలనుకుంది. మరొకరితో పెళ్లికి సిద్ధమైంది. ఇంతలో పిడుగులాంటి వార్త. సముద్రంలో చేపలవేటకు వెళ్లిన రాజు బృందం.. అక్కడ తుఫాన్‌లో చిక్కుకొని, అందులోంచి బయట పడే ప్రయత్నంలో తమ ప్రమేయం లేకుండానే పాకిస్తాన్ సముద్ర జలాల్లోకి ప్రవేశించి పాకిస్తాన్ నేవీ అధికారులకు దొరికిపోయారు. ఈ వార్త విని మత్స్యలేశం గ్రామం విలవిలలాడింది. సత్య షాక్‌కు గురైంది. మరి పాకిస్తాన్ కరాచీ సెంట్రల్‌జైల్‌లో బంధీలుగా ఉన్న రాజు బృందం ఎలా బయటపడింది? సత్య వేరొకరిని పెళ్లాడిందా? శత్రుదేశంలో బంధీగా చిక్కుకున్న రాజుకోసం సత్య చేసిన ప్రయత్నాలేంటి? చివరకు సత్య, రాజుల ప్రేమకథ సుఖాంతమైందా? దుఖాంతంగా మిగిలిపోయిందా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

## రష్మికను ట్రోల్ చేస్తున్న కన్నడ ప్రజలు


నేషనల్ క్రష్ రష్మిక మందాన్న ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉంది. ఇప్పటికే పుష్ప 2 ది రూల్, యానిమల్ చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న ఈ భామ ఇప్పుడు మరో బ్లాక్ బస్టర్ కొట్టడానికి సిద్ధమవుతుంది. రష్మిక తాజాగా నటించిన చిత్రం ఛావా. బాలీవుడ్ నటుడు విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించాడు. మహరాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ కొడుకు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది. వాలంటైన్స్ డే కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో దూసుకెళుతుంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ వేడుకలో రష్మిక చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కన్నడ ప్రజలకు ఆగ్రహం తెప్పిస్తున్నాయి. రష్మిక మాట్లాడుతూ.. నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. అయిన కూడా ముంబై ప్రేక్షకులు నామీదా చూపిస్తున్న ప్రేమాభిమానాలు చూస్తుంటే సంతోషంగా ఉంది అంటూ చెప్పకోచ్చింది. దీంతో ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో పాటు ఈ వ్యాఖ్యలను కన్నడ ప్రజలు తప్ప పడుతున్నారు. రష్మిక ఏ ఇండస్ట్రీ నుంచి వచ్చిందో అప్పడే మర్చిపోయిందా.. విరాజ్‌పేట్ అనే గ్రామం (రష్మిక సొంతూరు) హైదరాబాద్‌కు ఎప్పుడు షిఫ్ట్ అయ్యింది. సొంత ఊరు గురించి చెప్పడానికి సమస్య ఏంటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రష్మిక కెరీర్ విషయానికి వస్తే.. రక్షిత్ శెట్టి నటించిన కిరిక్ పార్టీ అనే సినిమాతో కన్నడ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా సమయంలోనే రక్షిత్ శెట్టి, రష్మిక ప్రేమలో పడి ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నారు. అయితే అనుకొని కారణాల వలన ఈ జంట విడిపోయింది. ఆ తర్వాత టాలీవుడ్‌కి షిఫ్ట్ అయిన రష్మిక ఛలో, గీతా గోవిందం, డియర్ కామ్రేడ్, సరిలేరు నీకేవ్వరు, భీష్మా, పుష్ప 1.2 చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది.

## ప్రభాస్ 'స్పిరిట్' మూవీ ఆడిషన్‌కి అప్లయ్ చేసుకున్న మంచు విష్ణు



అగ్ర కథానాయకుడు ప్రభాస్, అర్జున్ రెడ్డి, యానిమల్ చిత్రాల దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న చిత్రం 'స్పిరిట్'(Spirit). దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రానున్న ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రోడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి అప్‌డేట్స్ కోసం ప్రభాస్ అభిమానులంతా కళ్ళు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్‌లో సెట్స్ మీదకి వెళ్లనున్నట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీలో నటించేందుకు ఆసక్తి ఉన్నవారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలిచింది సందీప్ రెడ్డి సొంత నిర్మాణ సంస్థ అయిన భద్రకాళీ పిక్చర్స్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించే అవకాశం అన్ని వయసుల వారికి కల్పిస్తున్నామని ఇంట్రెస్ట్ ఉన్నవారు ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గోనేవారు సినిమా లేదా థియేటర్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవారు అయి ఉండాలని తెలిపింది. అయితే ఈ ఆడిషన్‌కి దరఖాస్తు చేసుకున్నాడు టాలీవుడ్ నటుడు, మా అసోసియేషన్ ప్రెసిడెంట్ మంచు విష్ణు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ప్రభాస్ 'స్పిరిట్' కాస్టింగ్ కాల్‌కి నేను కూడా అప్లయ్ చేశాను. ఏం జరుగుతుందో చూడాలి అని విష్ణు ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

### సమ్మెకి పిలుపునిచ్చిన మలయాళం ఇండస్ట్రీ..
## జూన్ 01 నుంచి అన్ని బంద్




మలయాళం ఇండస్ట్రీలోని కేరళ ఫిలిం ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ అఫ్ కేరళ సమ్మెకు పిలుపునిచ్చాయి. కేరళ ప్రభుత్వం డిస్ట్రిబ్యూటర్ల డిమాండ్లను నెరవేర్చకపోవడంతో సమ్మెకి దిగుతున్నట్లు ప్రకటించాయి. జూన్ 01 నుంచి మలయాళం ఇండస్ట్రీకి సంబంధించి అన్ని బంద్ కానునట్లు తెలిపాయి. కరోనా అనంతరం మలయాళం ఇండస్ట్రీకి మంచి గుర్తింపు లభించిన విషయం తెలిసిందే. ఓటీటీల వలన మలయాళం సినిమాలను ఇతర భాష ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. రీసెంట్‌గా మంజుమ్మెల్ బాయ్స్, ఆవేశం, ప్రేమలు వంటి చిత్రాలు సూపర్ హిట్ అందుకున్నాయి. అయితే కేరళలో ఎంటర్‌టైనమెంట్ ట్యాక్స్ ఎక్కువగా ఉండటం దానికి తోడు జీఎస్‌టీ జత అవ్వడంతో నిర్మాతలు బలి అవుతున్నారు. అయితే ఇవి చాలాదు అన్నట్లు నటులతో పాటు టెక్నీషియన్‌లు భారీ రెమ్యునరేషన్‌ని డిమాండ్ చేస్తున్నాయి. దీని వలన ప్రొడ్యూసర్లు, డిస్ట్రిబ్యూటర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. అయితే ట్యాక్స్‌లతో పాటు నటుల రెమ్యునరేషన్‌ని వ్యతిరేకిస్తూ కేరళ ఫిలిం ప్రొడ్యూసర్స్ అసోసియేషన్, ఫిలిం ఎంప్లాయిస్ ఫెడరేషన్ అఫ్ కేరళ జూన్ 1 నుంచి అన్ని సినిమా షూటింగులు, థియేటర్లలో మూవీస్ స్క్రీనింగ్ నిలిపేస్తున్నట్లు వెల్లడించాయి. ప్రభుత్వం మా డిమాండ్లకు స్పందిస్తే తప్ప సమ్మెని ఆపివేయమని సంఘాలు తెలిపాయి.

# క్రీడా వార్తలు | SPORTS NEWS



## నేషనల్ గేమ్స్‌కు బై బై
### అట్టహాసంగా ముగింపు వేడుకలు


**హల్ద్వానీ :** ఉత్తరాఖండ్ వేదికగా 38వ నేషనల్ గేమ్స్‌కు శుక్రవారం తెరపడింది. గత కొన్ని రోజులుగా క్రీడాభిమానులను అలరిస్తూ వస్తున్న నేషనల్ గేమ్స్ ముగింపు వేడుకలు అట్టహాసంగా ముగిశాయి. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ఆయా రాష్ట్రాలకు చెందిన పతక విజేతలతో పాటు కోచ్‌లు, అధికారులు, అభిమానులు పాల్గొన్నారు. నేషనల్ గేమ్స్‌లో పతకాల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్(ఎస్ఎస్‌సీబీ) చాంపియన్‌షిప్(68 స్వర్ణాలు, 26 రజతాలు, 27 కాంస్యాలు) కైవసం చేసుకోగా, మహారాష్ట్ర, హర్యానా రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నాయి. కర్నాటకకు చెందిన స్విమ్మర్లు శ్రీహరి నటరాజ్, దినిది దెసింగ్ బెస్ట్ ప్లేయర్లుగా నిలిచారు. 3 స్వర్ణాలు, 3 రజతాలు, 12 కాంస్యాలతో తెలంగాణ 26వ స్థానంలో నిలిచింది.



## ఫ్రీ స్టయిల్ చెస్ టోర్నీలో ఓడిన గుకేశ్

హాంబర్గ్: ప్రపంచ చెస్ చాంపియన్ డీ గుకేశ్.. జర్మనీలోని జరుగుతున్న ఫ్రీస్టయిల్ చెస్ గ్రాండ్ స్లామ్‌లో ఓటమి చెందాడు. ఇరానియన్-ఫ్రెంచ్ గ్రాండ్‌మాస్టర్ అలిరేజా ఫిరౌజాతో జరిగిన మ్యాచ్‌లో పరాజయం పాలైన గుకేశ్ ఆ టోర్నీలో చిట్టచివరి స్థానంలో నిలిచాడు. విసెనౌస్ రిసార్టులో జరుగుతున్న టోర్నీలో అతను ఒక్క గెలుపు కూడా లేకుండా ముగించేశాడు. తొలి రోజు మ్యాచ్‌ను డ్రాగా ముగించినా.. ఆ తర్వాత అతను కోలుకోలేకపోయాడు. లోకల్ ఫెవరేట్ ప్లేయర్ విన్సెంట్ కీమర్ తొలి ఎడిషన్ ట్రోఫీని గెలుచుకున్నాడు. అయితే ఫిడే మాత్రం ఫ్రీస్టయిల్ చెస్ టోర్నీకి గుర్తింపు ఇవ్వలేదు.

## కోహ్లీని హత్తుకోకండి..
### పాక్ క్రికెటర్లకు వార్నింగ్



**ఇస్లామాబాద్:** చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఫిబ్రవరి 23వ తేదీన పాకిస్థాన్, భారత మధ్య మ్యాచ్ జరగనున్నది. ఆ హై వోల్టేజ్ మ్యాచ్‌పై అందరి దృష్టి ఉన్నది. కానీ పాకిస్థాన్ అభిమానులు మాత్రం భారత్‌పై ఆగ్రహంతో ఉన్నారు. దుబాయ్‌లో మ్యాచ్ జరిగే సమయంలో.. భారత క్రికెటర్లను ఎవరూ హత్తుకోరాదు అని వార్నింగ్‌లు వస్తున్నాయి. పాక్ క్రికెట్ అభిమానులు చేస్తున్న హెచ్చరికకు చెందిన వీడియో ఒకటి వైరల్ అవుతున్నది. పాకిస్థాన్ జర్నలిస్టు ఫరిద్ ఖాన్ ఆ వీడియోను పోస్టు చేశారు. భారత్‌తో మ్యాచ్ జరిగే సమయంలో స్నేహాన్ని పక్కనపెట్టాలని, కోహ్లీని కానీ, ఇతర భారత ప్లేయర్లను హగ్ చేసుకోరాదు అని పాక్ అభిమానులు తమ దేశ క్రికెటర్లను కోరారు. చాంపియన్స్ ట్రోఫీ వేదిక విషయంలో పాక్‌లో ఆడేందుకు భారత్ ససేమీరా ఒప్పుకోలేదు. టీమిండియా పాకిస్థాన్‌లో ఆడేందుకు నిరాకరించడంతో.. భారత్,పాక్ మ్యాచ్‌లను దుబాయ్‌లో నిర్వస్తున్నారు. చాన్నాళ్ల తర్వాత పాక్‌లో భారత్ ఆడే మ్యాచ్‌లను వీక్షించకుండా అవకాశం చేజారిపోయిందని అభిమానులు సీరియస్ అవుతున్నారు. దీని పట్ల ఆగ్రహంగా ఉన్న అభిమానులు భారత్‌ను శత్రువుగా చూడాలని పాక్ క్రికెటర్లను కోరుతున్నారు.

## కోహ్లీని అధిగమించిన బాబర్ ఆజమ్



**కరాచీ :** వన్డేలలో అత్యంత వేగంగా 6వేల పరుగులు పూర్తిచేసిన క్రికెటర్లలో పాకిస్థాన్ మాజీ సారథి బాబర్ ఆజమ్.. భారత దిగ్గజం విరాట్ కోహ్లీని అధిగమించాడు. ముక్కోణపు సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతడు ఈ ఘనతను అందుకున్నాడు. బాబర్‌కు వన్డేలలో ఇది 123వ ఇన్నింగ్స్. కోహ్లీ 136 ఇన్నింగ్స్‌లలో ఈ రికార్డు సాధించాడు. అంతర్జాతీయ స్థాయిలో దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ హషీమ్ ఆమ్లా (123 ఇన్నింగ్స్)తో సమానంగా బాబర్ నిలిచాడు.

## లలిత్‌మోదీ కొత్త ప్రేమాయణం..
### సుస్మితాసేన్‌తో బ్రేకప్





**లండన్ :** ఐపీఎల్ ఫౌండర్, మాజీ చైర్మన్ లలిత్‌మోదీ మళ్లీ ప్రేమల్లో పడ్డాడు. లేటు వయసులో గాటు ప్రేమ అన్నట్లు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా తన కొత్త ప్రేమాయణాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నాడు. బాలీవుడ్ బ్యూటీ సుస్మితా సేన్‌కు బ్రేకప్ చేబుతూ కొత్త ప్రేయసితో కలిసి ఉన్న ఫొటోలు, వీడియోలను షేర్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. తమ 25 ఏండ్ల స్నేహం ప్రేమగా మారిందంటూ రాసుకొచ్చిన మోదీ కొత్త ప్రేయసి పేరు మాత్రం వెల్లడించలేదు. 1991లో తొలిసారి మినాల్ మోదీని పెండ్లి చేసుకున్న లలిత్..2018లో ఆమె కన్నుమూయడంతో 2022 నుంచి సుస్మితా సేన్‌తో ప్రేమలో ఉన్నాడు. అయితే ఇటీవల సుస్మితాతో ఉన్న ఫొటోలను తన సోషల్‌మీడియా నుంచి తొలిగించిన 61 ఏండ్ల మోదీ కొత్త ప్రేమకు శ్రీకారం చుట్టాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com